# నమస్తే తెలంగాణ

# ఖమ్మం

వాతావరణం
గరిష్ఠం $32^0$
కనిష్ఠం $14^0$

మంగళవారం 2, జనవరి 2018 | ntnews.com ntkhammam.com | పేజీలు : 20




పార్టీ కార్యాలయ శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల, చిత్రంలో ఎమ్మెల్యేలు అజయ్, మదన్‌లాల్, తాటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ బాలసాని, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బేగ్, కొండబాల, నూకల నరేష్‌రెడ్డి తదితరులు..., జెండా ఆవిష్కరిస్తున్న తక్కెళ్లపల్లి రవీందర్‌రావు.. చిత్రంలో మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జలగం వెంకటరావు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి తదితరులు..





బంధువులు, స్నేహితులతో న్యూఇయర్ వేడుకల్లో పాల్గొన్న జడ్పీచైర్‌పర్సన్ కవిత

## న్యూ జోష్..

- సందడిగా కొత్త సంవత్సర వేడుకలు
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు.. చర్చిలు..
- గుంటు మల్లేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే అజయ్ పూజలు

11లో..

## టెక్నికల్ పోలీసింగ్ వైపు దృష్టి సారించండి..

- దీనిలో భాగంగానే ఇంటిగ్రేటెడ్ యాప్ రూపకల్పన
- వీడియో కాన్ఫరెన్స్‌లో డీజీపీ మహేందర్‌రెడ్డి
- పాల్గొన్న సీపీ తఫ్సీర్ ఇక్బాల్

5లో..

## నాయకులు, కార్యకర్తల కోసమే పార్టీ ఆఫీస్ నిర్మించాం..

- రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు
- రాష్ట్రంలోని ప్రజలందరూ సీఎం కేసీఆర్ బిడ్డలే
- ప్రజల్లో తలెత్తుకు తిరగాలన్నదే ప్రభుత్వ ఆశయం
- ఆర్‌అండ్‌బీ, స్త్రీశిశు సంక్షేమశాఖల మంత్రి తుమ్మల
- ఖమ్మంలో టీఆర్ఎస్ నూతన కార్యాలయం ప్రారంభం
- హాజరైన ఎమ్మెల్యేలు అజయ్, జలగం, మదన్‌లాల్, తాటి, ఎమ్మెల్సీలు పల్లా, బాలసాని, కార్పొరేషన్‌ల చైర్మన్లు పార్టీ ప్రతినిధులు, ముఖ్యనాయకులు..

# దేవాలయంలా విరాజిల్లాలి..

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల టీఆర్ఎస్ నాయకత్వానికి, కార్యకర్తలకు నూతనంగా నిర్మించిన పార్టీ ఆఫీస్ ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.. సోమవారం ఖమ్మంలోని ఎన్నెస్పీ ప్రాంతంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన టీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు భారీగా హాజరవగా, వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ ప్రారంభోత్సవ వేడుక కన్నుల పండువగా సాగింది. తొలుత పార్టీ ఆఫీస్‌లో మంత్రి ఆశీనులవగా, ఆవరణలో టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కెళ్లపల్లి రవీందర్‌రావు గులాబీ జెండా ఎగురవేశారు. అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. పార్టీ నూతన కార్యాలయానికి టీఆర్ఎస్ శ్రేణులంతా రాకపోకలు సాగిస్తుంటే దేవాలయంలా విరాజిల్లాలని ఆకాంక్షించారు. భవిష్యత్‌లో పాత, కొత్త నాయకులందరికీ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఈ సందర్భంగా హామీఇచ్చారు. -ఖమ్మం ప్రధానప్రతినిధి, నమస్తేతెలంగాణ

మధ్యపేజీలో..



# రోజంతా..!

## ఇక ఎప్రీడే పవర్‌ఫుల్ డే..

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 24 గంటల విద్యుత్ సరఫరా సక్సెస్..
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతన్నలు
- సీఎం కేసీఆర్ నిర్ణయంతో అన్నదాతల్లో ఆత్మ విశ్వాసం

5లో..

### రైతన్న సంబురంలో మునిగి తేలుతున్నాడు..

ఇన్నేళ్లూ పడ్డ కరెంట్ కష్టాల నుంచి పూర్తిగా బయటపడ్డాడు.. కొత్త సంవత్సరం నుంచి ఎప్రిడే పవర్‌ఫుల్ డే కావడంతో 'రోజంతా' ఆనందంగా గడుపుతున్నాడు.. 24గంటల విద్యుత్ సరఫరాతో వ్యవసాయం ఇక పండగకానుంది.. సీఎం కేసీఆర్ నిర్ణయంతో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది.. -ఖమ్మం కమాన్‌బజార్



కల్యాణలక్ష్మి చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌లాల్

# సీఎం కేసీఆర్‌ది జనరంజక పాలన..

- అందుకే అవార్డులన్నీ తెలంగాణకే..
- సంక్షేమ పథకాలు యావత్ దేశాన్ని ఆకర్షిస్తున్నాయి
- రాజకీయాలకతీతంగా లబ్ధిదారులకు చేరుతున్నాయి
- కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే మదన్‌లాల్

5లో..

(Dwaraka) https://t.me/telugudailynews

# ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు

- ఏర్పాట్లను పర్యవేక్షించిన సీపీ తఫ్సీర్ ఇక్బాల్
- పోలీసుల ముందస్తు చర్యలు భేష్


పోలీసులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేస్తున్న సీపీ తఫ్సీర్ ఇక్బాల్

**ఖమ్మం క్రైం, జనవరి 1:** నూతన సంవత్సర స్వాగత వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా పోలీసులు ఆదివారం రాత్రి భారీ బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ కొల్లు సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో నగర ఏసీపీ పీవీ గణేష్, ట్రాఫిక్ ఏసీపీ సదానిరంజన్‌లు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అందులో భాగంగా యువకులు ద్విచక్ర వాహనాలతో రోడ్లమీద విన్యాసాలు చేయకుండా పోలీస్ సిబ్బందిని మోహరించి భద్రతా చర్యలు చేపట్టి పర్యవేక్షించారు. ప్రధానకూడళ్లలో ఏర్పాటుచేసి ఉన్న సీసీ కెమేరాల ద్వారా సీపీ ఎప్పటికప్పుడు భద్రతచర్యలను పరిశీలించారు. నగరంలోని పది ప్రధాన కూడళ్లలో డ్రంక్ చేపట్టి మద్యం సేవించి వాహనం నడుపుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. దాదాపు 44వాహనాలను సీజ్‌చేశారు. అర్ధరాత్రి విధుల్లో నిమగ్నమైన పోలీస్ సిబ్బంది నూతన సంవత్సరం ప్రారంభం కాగానే ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి వాహనప్రమాదాలు చోటుచేసుకోకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. రాత్రి 11గంటల తర్వాత మయూరిసెంటర్ బ్రిడ్జి, మమత కళాశాల రోడ్, లకారం ట్యాంక్ బండ్ రోడ్లను పూర్తిగా మూసివేశారు. అర్ధరాత్రి తర్వాత పోలీస్ కమిషనర్ స్వయంగా నగరంలో అన్ని కూడళ్లు తిరుగుతూ భద్రత చర్యలను పర్యవేక్షించి పోలీసులకు పలు సూచనలు చేశారు. పోలీసులు తీసుకున్న ముందస్తు చర్యలతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా నూతన సంవత్సర స్వాగత వేడుకలు ముగిశాయి. అనంతరం పోలీసులు ఏర్పాటుచేసిన కేక్ ను సీపీ కట్ చేసి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. విధుల్లో అప్రమత్తంగా ఉంటూనే ప్రజలతో కలిసి నూతన సంవత్సర వేడుకలను పోలీసులు సంతోషంగా జరుపుకున్నారు.


డ్రంక్ అండ్ డ్రైవ్‌ను పరిశీలిస్తున్న అడిషనల్ డీసీపీ సురేష్‌కుమార్


భద్రత చర్యలను పర్యవేక్షిస్తున్న సీపీ తఫ్సీర్ ఇక్బాల్

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 44 వాహనాలు సీజ్

నూతన సంవత్సర స్వాగత వేడుకల్లో భాగంగా నగరంలోని పలు కూడళ్లలో ఆదివారం రాత్రి నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మద్యం తాగి వాహనాలను నడుపుతున్న 44మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో వారిపై కేసులు నమోదు చేసి మంగళవారం కోర్టులో హాజరుపర్చనున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనాల్లో 9 కార్లు, 31 ద్విచక్ర వాహనాలు, నాలుగు ఆటోలు, ఒక లారీను పోలీసులు సీజ్ చేశారు. ట్రాఫిక్ ఏసీపీ సదానిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ట్రాఫిక్ ఎస్సై ప్రభాకర్‌రావు, ఫరీద్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## కోడిపందేల స్థావరంపై పోలీసుల దాడి


కోడిపందెల రాయుళ్లతో సీఐ మడత రమేష్, ఎస్ఐ నరేష్

**పెనుబల్లి, జనవరి 1 :** కోడిపందేలు నిర్వహిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, కఠినచర్యలుంటాయని సత్తుపల్లి రూరల్ సీఐ మడత రమేష్ హెచ్చరించారు. సోమవారం సాయంత్రం మండలపరిధిలోని లంకాసాగర్ శివారున నిర్వహిస్తున్న కోడిపందేల స్థావరంపై దాడి చేయగా అదుపులో తీసుకున్న వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా వీయం బంజరు ఎస్ఐ గజ్జల నరేష్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. పోలీసుల బృందం ప్రతి గ్రామంలో తిరుగుతున్నట్లు తెలిపారు. లంకాసాగర్ శివారున నిర్వహిస్తున్న స్థావరంపై దాడి చేయగా కోడిపందేలు నిర్వహిస్తున్న పది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకోగా వారి వద్ద నున్న రూ.7,130 నగదు, నాలుగు ద్విచక్ర వాహనాలు, నాలుగు ఫోన్లు, రెండు కోళ్ళు స్వాధీనపరుచుకున్నట్లు సీఐ తెలిపారు. దాడి చేసిన ఎస్ఐ నరేష్, హెడ్ కానిస్టేబుల్ కొండా శ్రీనివాస్, కానిస్టేబుళ్ళు పీ.శ్రీనివాస్, మల్లికార్జున్, సిబ్బందిని ఆయన అభినందించారు.

## కోడిపందేంరాయుళ్ల అరెస్టు


కోడిపందెల రాయుళ్ళతో సీఐ వెంకటనర్సయ్య

**సత్తుపల్లి, నమస్తే తెలంగాణ, జనవరి 1 :** కోడిపందెలు ఆడుతున్న సమాచారం మేరకు సోమవారం పట్టణ సీఐ మేడిశెట్టి వెంకటనర్సయ్య ఆధ్వర్యంలో సిబ్బంది దాడిచేసి పలువురిని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలపరిధిలోని బుగ్గపాడు గ్రామంలో నాగేంద్రుడిస్వామి గుడి సమీపంలో కోడిపందెలు నిర్వహిస్తుండగా అందిన సమాచారం మేరకు పర్సా రాము, జాస్తి భార్గవ్, బాణావత్ ఏడుకొండలు, సున్నం చంటి, తాటి నాగేశ్వరరావు, చింతల రాజారామ్, జనపనేని వెంకటేశ్వరరావు, మోదుగు లక్ష్మయ్యలతో పాటు ఆరు కోడిపుంజులు, మూడు మోటారు సైకిళ్ళు, రూ. 520 నగదు, నాలుగు సెల్‌ఫోన్‌లు, ఒక సైకిల్‌తో పాటు వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఎటువంటి సమాచారం ఉన్నా సెల్‌నెంబరు 9440904263, 79011 43655లకు తెలపాలని, తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## మహాత్మగాంధీ విగ్రహం ధ్వంసం


ధ్వంసమైన మహాత్మగాంధీ విగ్రహం

**కూసుమంచి, నమస్తే తెలంగాణ, జనవరి 1 :** కూసుమంచి ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన జాతిపితా మహాత్మగాంధీ విగ్రహాన్ని ఆదివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా యువకులు, ప్రజలు పెద్దసంఖ్యలో రాత్రి సమయంలో మండల కేంద్రానికి వచ్చి సంబురాలు చేసుకోగా, కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాలలో ఉన్న విగ్రహాన్ని రాళ్లతో దాడిచేసి ధ్వంసంచేశారు. ఈ మేరకు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సీహెచ్ వీ కృష్ణారావు, వాసవిక్లబ్ కమిటీ అధ్యక్షుడు అర్యపల్లి సత్యనారాయణలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ పి.రఘు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

## ముచ్చర్ల మీసేవా నిర్వహకునికి డిజిధన్ అవార్డు



అవార్డును అందుకుంటున్న మహేందర్

**కామేపల్లి రూరల్, జనవరి 1 :** ముచ్చర్ల గ్రామానికి చెందిన మీసేవా నిర్వహకుడు, ఖమ్మం టీఎంవోఎ ప్రధాన కార్యదర్శి మూడ్ మహేందర్‌కు 100కే అవార్డు దక్కింది. ఈ అవార్డును హైదారాబాద్‌లో జేఎన్‌టీయూ ఆడిటోరియంలో ఎండీ కొండా విశ్వేశ్వరరెడ్డ, ఈఎస్‌డీ కమిషనర్ జీటీ వెంకటేశ్వరావు, సీఎస్‌సీ వైస్ ప్రెసిడెంట్ రాజా కిషోర్, టీఏటీఏ ప్రెసిడెంట్ సుదీప్ ముక్తాలా చేతులా మీదుగా మూడ్ మహేందర్‌కు అందజేశారు. సోమవారం ముచ్చర్లలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సెప్టెంబర్ నెలలో తెలంగాణ ఐటీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 100కె డిజిధన్ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లాలో టివ్యాలెట్‌పై విస్తృతంగా ప్రచారం చేసి అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకుగానూ ఈ అవార్డును అందించినట్లు తెలిపారు. మహేందర్‌కు గౌరవం దక్కడం పట్ల కేసీఈఎస్, టీఎంవోఏ ప్రతినిధులు చంద్రశేఖర్ శర్మ, కొండా శ్రీనివాస్, కొప్పుల లక్ష్మీనారాయణ, ఖాజా మోహినుద్దీన్, శ్యామ్‌లాల్ హర్షం వ్యక్తం చేశారు.

## రైలు కింద పడి వ్యక్తి మృతి

**ఎర్రుపాలెం, జనవరి 1 :** మండల పరిధిలోని రేమిడిచర్ల సమీపంలో రైల్వేట్రాక్‌పై రైలు కింద పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణాజిల్లా పెద్దాపురం గ్రామానికి చెందిన ఎల్లాతి వెంకట్రావు(52) సోమవారం ఉదయం 10గంటల సమయంలో రైల్వేట్రాక్ దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొనడంతో మృతిచెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## లారీ ఢీకొని యువకుని మృతి


ఉల్లిబోయిన సత్యనారాయణ (ఫైల్)


**సత్తుపల్లి రూరల్, జనవరి 1 :** నూతన సంవత్సరం సందర్భంగా అప్పటికి దాకా ఆనందంగా గడిపిన యువకుడు రోడ్డుప్రమాదంలో మృతిచెందడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పట్టణ సీఐ మలిశెట్టి వెంకటనర్సయ్య సోమవారం తెలిపిన వివరాల ప్రకారం... పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామపంచాయితీలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన ఉల్లిబోయిన సత్యనారాయణ(29) లంకపల్లి నుంచి కాకర్లపల్లి రోడ్డులో గల తన సోదరుడు కోసం ఆదివారం రాత్రి వస్తుండగా సింగరేణి వైజంక్షన్ వద్ద లారీని ఓవర్‌టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టాడు. గాయపడిన సత్యనారాయణను సత్తుపల్లి ఏరియా వైద్యశాలలో ప్రధమచికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తీసుకెళ్తుండగా మార్గంమధ్యలో మృతిచెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. మృతుడి తండ్రి వెంకటస్వామి ఫిర్యాదు మేరకు సీఐ పర్యవేక్షణలో ఏఎస్ఐ రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు


ప్రమాదంలో ధ్వంసమైన కారు

**కూసుమంచి, నమస్తే తెలంగాణ, జనవరి 1 :** కారు, లారీ ఢీకొనడంతో నలుగురికి గాయాలైన సంఘటన నూతన సంవత్సరం రోజు సోమవారం పాలేరులో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే... తిరుమలాయపాలెం మండలం తిమ్మక్కపేట గ్రామానికి చెందిన నూకల ప్రవీణ్, సూర్యాపేట జిల్లా తుంగతుర్తికి చెందిన ఎల్లయ్య ముదిగొండకు చెందిన డి.అంజయ్య, ఖమ్మంకు చెందిన ఎండీ హరీఫ్‌లు కారులో ఖమ్మం పట్టణం నుంచి కారులో సూర్యాపేట వైపు వెళ్తున్నారు. మార్గంమధ్యలోని పాలేరు గ్రామం జుజ్జులరావుపేట క్రాస్‌రోడ్డు వద్ద ఎదురెదురుగా కారు, లారీ ఢీకొట్టుకోవడంతో హరీఫ్, ప్రవీణ్, అంజయ్య, ఎల్లయ్యలకు గాయాలైయ్యాయి. సమాచారం అందుకున్న కూసుమంచి ఎస్ఐ రఘు సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను తన పోలీస్ వాహనంలో ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు మృతి


వస్త్రాం నాయక్ (ఫైల్)

**రఘునాథపాలెం :** మండల పరిధి మంచుకొండ గ్రామానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు భుక్యా వస్త్రాం నాయక్(94) సోమవారం అనారోగ్యంతో మృతిచెందాడు. మృతుడి నేత్రాలను కుటుంబసభ్యులు నేత్రనిధికి దానంచేశారు. టీఆర్ఎస్ నాయకులు మందడపు నర్సింహారావు, మందడపు సుధాకర్, జెడ్పీటీసీ అజ్మీరా వీరూనాయక్, పీఏసీఎస్ చైర్మన్ తుమ్మలపల్లి మోహన్‌రావు తదితరులు నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

**సత్తుపల్లి రూరల్, జనవరి 1 :** రోడ్డుప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలైన సంఘటన సోమవారం రాత్రి మండలపరిధిలోని కిష్టారం గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...అశ్వారావుపేట నుంచి ఖమ్మం వైపుగా వెళుతున్న కిష్టారం గ్రామవద్దకు రాగానే రిక్షాను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రిక్షాపై వెళుతున్న గ్రామానికి చెందిన పానెం వెంకటేశ్వరరావుతో పాటు మరో గుర్తు తెలియని వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. 108కి అందించిన సమాచారం మేరకు సిబ్బంది సత్తుపల్లి ఏరియా వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో గుర్తు తెలియని వ్యక్తి కోమాలోకి వెళ్ళినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇద్దరి నేత్రదానం

**ఖమ్మం నమస్తేతెలంగాణ, జనవరి 1 :** వివిధ కారణాలతో మరణించిన ఖమ్మం నగరంలోని ముస్తఫానగర్ ప్రాంతానికి చెందిన రాయపూడి రమ్యశృతి (24), రఘునాథపాలెం మండలంలోని మంచుకొండ గ్రామానికిచెందిన భూక్యా వస్రామ్ (93) మృతుల నేత్రాలను వారి బంధువులు ఖమ్మం నేత్రనిధికి దానం చేసినట్లు నేత్రనిధి నిర్వాహకుడు రాయపూడి అనంతపద్మనాభం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సేకరించిన నేత్రాలను హైదరాబాద్‌లోని అగర్వాల్, వాసన్ ఐ బ్యాంక్‌కు పంపించినట్లు ఆయన వెల్లడించారు. నేత్రాలను దానం చేయదలచిన వారు 9397191919లో సంప్రదించాలని ఆయన కోరారు.

(Dwaraka) https://t.me/telugudailynews

# డీసీసీబీలో ఘనంగా 'నూతన' వేడుకలు

ఖమ్మం వ్యవసాయం : నూతన సంవత్సర వేడుకలు సోమవారం నగరంలోని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సమావేశమందిరంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు బ్యాంక్ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం బ్యాంక్ అధికారులకు, ఉద్యోగులకు స్వీట్లు అందించారు. ఈ సందర్భంగా మువ్వా మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాలుగా బ్యాంక్ అభివృద్ధి కోసం అధికారులు, సిబ్బంది చేసిన కృషిని ఆయన కొనియాడారు. బ్యాంక్ అభివృద్ధిలో సిబ్బంది పాత్ర అనంతమన్నారు. బ్యాంక్ అనేది తన సొంతకుటుంబం మాదిరిగా అందరూ చూడటం వల్లనే అనతి కాలంలోనే అద్భుత ఫలితాలు సాధించామన్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులకు, ఉద్యోగులకు అయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాబార్డు జిల్లా ఏజీఎం నాగేశ్వరరావు, బ్యాంక్ సీఈఓ వీ వసంతరావు, మాజీ సీఈఓ నాగచెన్నారావు, డీజీఎంలు వేణుగోపాల్, పద్మావతి, ఉదయశ్రీతో పాటు పలువురు ఏజీఎంలు, బ్యాంక్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



డీసీసీబీ చైర్మన్ మువ్వాకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిబ్బంది

## మైనార్టీ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

మయూరిసెంటర్ : ఆల్ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం -2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర రోడ్లు, భవనాలు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిలు ఆవిష్కరించారు. సోమవారం నగరంలోని నూతన టీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణంలో ఈ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఐడీసీ చైర్మన్ ఎస్‌బీ బేగ్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, సంఘం జిల్లా అధ్యక్షురాలు రజియాసుల్తానా, నాయకులు మదార్‌సాహెబ్, మహ్మద్ నయీం, జమాల్, ఆసీఫ్, పాషా, యాకూబ్, వసీమ్‌అక్రమ్, సొందుమియా, ఇజాద్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా..



క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అజయ్

మయూరిసెంటర్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కేక్‌కట్ చేసి టీఆర్ఎస్ పార్టీ నాయకులు, డిప్యూటీ మేయర్, నగర అధ్యక్షుడు, కార్యకర్తలకు స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అజయ్ మాట్లాడుతూ..నూతన సంవత్సరంలో ప్రజలందరు సుఖశాంతులు, అష్టఐశ్వర్యాలతో విలసిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బత్తుల మురళీప్రసాద్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, తోట రామారావు, చావా నారాయణరావు, కర్నాటి వీరభద్రం, వసంత, రమణమ్మ, కొత్తపల్లి నీరజ, టీఆర్ఎస్ నాయకులు బచ్చు విజయ్‌కుమార్, వీరేందర్, డాక్టర్ కరీమ్, రవికాంత్, టీఆర్ఎస్ నగర మహిళా విభాగం అధ్యక్ష, కార్యదర్శులు కొల్లు పద్మ, కీసర పద్మజారెడ్డి, శోభారాణి, కొంగర జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో అనాథలకు పండ్లు పంపిణీ..



అనాథలకు పండ్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ గంగరాజు, షర్మిళాసంపత్

మయూరిసెంటర్, జనవరి1 : నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా దేవాలయాలు, చర్చి, రైల్వే స్టేషన్, బస్టాండ్ పరిసర ప్రాంతాలల్లో అనాథలకు టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు షర్మిళాసంపత్ ఆధ్వర్యంలో ఆదివారం అర్ధరాత్రి ప్రముఖ వైద్యులు డాక్టర్ గంగరాజు పండ్లు పంపిణీ చేసి మాట్లాడారు. ఒకవైపు టీఆర్ఎస్ పార్టీలో చురుకుగా పనిచేస్తూ సేవారంగంలో ఆసక్తిని కనబరుస్తూ అనాథ, యాచకులను ఈ విధంగా ఆదుకోవడం సంతోషదాయకమని ఆయన అన్నారు. అనంతరం షర్మిళాసంపత్ మాట్లాడుతూ..నూతన సంవత్సరంలో అందరికీ మేలు జరగాలని, చలినుంచి రక్షింపబడాలనే దృక్పథంతో సుమారు రూ.8వేల విలువగల దుప్పట్లు, మఫ్లర్లు, పండ్లు, బ్రెడ్ అందించి వారికి తనవంతు సహాయసహకారాలు అందించడం పూర్వజన్మసుకృతమన్నారు. అనంతరం బ్యాంక్ ఉద్యోగి యలమందల ప్రభాకర్ మాట్లాడుతూ..న్యూ ఇయర్ వేడుకలు అనాథలకు సేవ చేసుకుంటూ గడపటం అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో సింగర్, లిరిక్‌రైటర్ అశోక్, మత్స్యశాఖ ఉద్యోగి (వరంగల్) రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులకు డీడబ్ల్యూవో శుభాకాంక్షలు..



మంత్రి తుమ్మలతో డీడబ్ల్యూవో వరలక్ష్మి



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న వరలక్ష్మి



మువ్వాకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

మామిళ్లగూడెం : నూతన సంవత్సరం పురస్కరించుకొని సోమవారం ఐసీడీఎస్ అధికారులతో కలిసి డీడబ్ల్యూఓ వరలక్ష్మి పలువురు ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం రాష్ట్ర రోడ్లు భవనాలు, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును వారు ఆయన స్వగృహంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో కలుసుకున్నారు. పుష్పగుచ్ఛాలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోని గట్టయ్య సెంటర్ ప్రాంతంలోని డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబును ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీఓ టీ విష్ణువందన, తిరుమలాయపాలెం ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# పౌరసమితి కేంద్ర కార్యాలయంలో సంబురాలు..



పౌరసమితి కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న ఖమర్

మయూరిసెంటర్, జనవరి1 : ఖమ్మం పౌరసమితి కేంద్ర కార్యాలయంలో డాక్టర్ పులిపాటి ప్రసాద్ అధ్యక్షతన నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ ఖమర్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పులిపాటి ప్రసాద్, ఖమర్‌లు మాట్లాడుతూ..1989లో ప్రారంభమైన పౌరసమితి పట్టణ సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేసిందని, కుల, మత, వర్గ బేధాలకు అతీతంగా ఈ సంస్థ పనిచేసి ప్రజల మన్ననలు పొందిందని వారన్నారు. జనవరి 23వ తేదీన సుభాష్‌చంద్రబోస్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. సంస్థ నిర్వహించే కార్యక్రమాలకు సహకరించిన మాజీ ఎమ్మెల్సీ పువ్వాడ నాగేశ్వరరావు, చేకూరి కాశయ్య, ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో పౌరసమితి నూతన కమిటీలను వేయనున్నట్లు కో ఆర్డినేటర్ ఖాసిం పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక సభ్యులు వీవీ అప్పారావు, వజినేపల్లి శ్రీనివాసరావు, పద్మజారెడ్డి, తన్నీరు శోభారాణి, కళారెడ్డి, మృత్యుంజయరావు, సతీష్, మదార్, పాషా, ఎంఏ గపూర్, సలీం, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, హరినాథ్, దిలీప్, వెంకట్, శ్రీనివాసచంద్రశేఖర్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ లోకేష్‌కుమార్‌కు స్వేరోస్ సంఘం శుభాకాంక్షలు..

మయూరిసెంటర్, జనవరి1 : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్‌కు స్వేరోస్ జిల్లా, మహిళ కమిటీ ఆధ్వర్యంలో పుస్తకాన్ని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆయన కలెక్టర్‌ను ఆయన ఛాంబర్‌లో సంస్థ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరమ్మ, ముత్తులింగంల ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈ నెల 3వ తేదీన సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో నిర్వహిస్తున్నట్లు, జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని వారు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి వంగూరి దశరథ్, ఉపాధ్యక్షులు జగదీష్, సహాయ కార్యదర్శి నర్సింహారావు, రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ మందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★Wanted District wise Commission Agents to promote Surgical Disposables and Diaper and hand rubs. Viva Medicals. Ph:8977561234.
NT-195119

★ఖమ్మంలోని ఆఫీస్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, కం|| ఆపరేటర్స్, అకౌంటెంట్స్, అడ్వైజర్స్, వర్క్ మేనేజర్స్, సూపర్ వైజర్స్ కావలెను. ఖమ్మం, సంప్ర|| 9494988316
KMM-1346

★అర్జంటుగా Hyd & ఖమ్మం, కొత్తగూడెం, భద్రాచలం, పాల్వంచలో పనిచేయుటకు A సూ||వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, B.Sc కెమిస్ట్రీ, ITI (All) కం|| ఆపరేటర్స్, టెలికాలర్స్ కావలెను. జీ|| 16-18K, Q: 5th-డిగ్రీ, రూం+మీల్స్ ఫ్రీ|| సోని. Ph: 7330318573
NT-195324

★ Hydలోని ప్రముఖ స్టార్ హోటల్స్‌కై హౌస్ కీపింగ్ బాయ్స్ & కిచెన్ క్లీనింగ్ బాయ్స్ వెంటనే కా||. జీ|| 9500/- / 8గం||, 26 రోజులు, రూం+భోజనం కల్పించబడును. Ph: 7093153181, 9573531688.
NT-8773

OLD AGE HOME

★శ్రీ క్రిష్ణ ఓల్డ్‌ఏజ్ హోం నందు వృద్ధుల సేవ చేయుటకు స్త్రీ/పు||లు కావలెను. మంచి జీతం + ఉచిత వసతి + భోజనం. సంప్రదించగలరు Hydలో. Ph: 9666888934/ 9666888932
NT-194982

ఉద్యోగ ప్రకటన

★ఉద్యోగాలు: Govt. Reg. సంస్థలో మీ సొంత మండలాల్లో D.O. ఉద్యోగాలకై 10th to డిగ్రీ స్త్రీలు/పురుషులు కావలెను. జీతం: 10వేలు ఉద్యోగం గ్యారంటీ వెంటనే ఫోన్/మీ పూర్తి అడ్రస్ SMS చేయండి శ్రీబాలాజి గ్రూప్స్. హన్మకొండ, Wgl. Cell: 9989452173
NTW-560

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

(Dwaraka) https://t.me/telugudailynews

ఖమ్మం
ntnews.com ntkhammam.com

# నూతన సంవత్సర శుభాకాంక్షలు సార్..

**రఘునాథపాలెం, జనవరి1 :** నూతన సంవత్సరం సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు రాష్ట్ర రోడ్లు, భవనాలు శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్‌లను మర్యాధపూర్వకంగా కలిసి న్యూ ఇయర్ గ్రీటింగ్స్ తెలియజేశారు. పుష్పగుచ్చాలను అందించి విషెష్ చెప్పారు. టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, రావూరి ఈవెంట్స్ అధినేత రావూరి సైదుబాబు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొత్తగూడెం ఎమ్మెల్యే జలగం వెంకట్రావు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, వైరా ఎమ్మెల్యే భానోతు మదన్‌లాల్‌ను టీఆర్ఎస్ పార్టీ నూతన జిల్లా కార్యాలయంలో కలిసి విడివిడిగా పుష్పగుచ్చాలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ పిడమర్తి రవి తదితరులు ఉన్నారు. నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ కుమార్ క్యాంపు కార్యాలయం కోలాహలంగా కన్పించింది. కార్యాలయం ప్రాంగణం నూతన సంవత్సర వేడుకలతో సందడిగా దర్శనమిచ్చింది. అన్ని శాఖలకు చెందిన అధికారులు, టీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే అజయ్ కుమార్‌కు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. రఘునాథపాలెం తహసీల్దార్ తిరుమలాచారి, ఎంపీడీవో ఏలూరి శ్రీనివాసరావులు ఎమ్మెల్యే అజయ్ కుమార్‌ను కలిసి పుష్పగుచ్చాలను అందజేశారు.



మంత్రికి తుమ్మలకు, కొత్తగూడెం ఎమ్మెల్యే జలగంలకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం


# అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన సీఎం కేసీఆర్



ఖమ్మం రూరల్‌లో వరినాట్లు వేస్తున్న దృశ్యం (ఫైల్)

**ఖమ్మం వ్యవసాయం, జనవరి1 :** నూతన సంవత్సరం వేళ అన్నదాతకు ఎంతగానో మేలు చేసే 24 గంటల విద్యుత్ సౌకర్యం కల్పించడం పట్ల జిల్లా రైతాంగం ఆనందంలో మునిగిపోయింది. ఉమ్మడి రాష్ట్రంలో లోవోల్టోజి కారణంగా తరచూ మోటార్లు కాలిపోవడంతో అన్నదాతలు పడిన అవస్థలు అన్నీ ఇన్నీ కావు. స్వరాష్ట్ర సాధన తరువాత సీఎం కేసీఆర్ చేసిన అపర భగీరథ ప్రయత్నంతో రైతన్నల కష్టాలకు చెక్ పడినట్లైంది. అంతటితో తన ప్రయత్నాన్ని మరువకుండా ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు మరో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పగటి పూట కరెంట్ ఇవ్వడమే కాదు పూర్తిస్థాయిలో నాణ్యమైన విద్యుత్ అందించాలనే నిర్ణయం ఎట్టకేలకు ఫలించింది. రాష్ట్రం విడిపోతే తెలంగాణ ప్రభుత్వం అంధాకారంలో మునిగిపోతుందనే వాధన సరికాదని నిరూపించిన మహానేత సీఎం కేసీఆర్ అని జిల్లా రైతులు పేర్కొంటున్నారు. నేటి వరకు అన్నదాత సంక్షేమ కార్యక్రమాలను విరివిగా ప్రవేశపెట్టి అమలు చేసిన టీ సర్కార్ నూతన సంవత్సరంలో మరిన్ని పథకాలు ప్రవేశపెట్టే యోచన చేస్తుంది. అందులో భాగంగానే ఈ ఖరీఫ్ సీజన్ నుంచి ప్రతి రైతుకు ఎకరానికి రూ.4వేల చొప్పున రెండు సీజన్లకు రూ.8వేలు అందించనుంది.

**చీకట్లో పడిన ఇబ్బందులు మరవలేనివి**
**బానోత్ స్వామి, రైతు రాములు తండ**



ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న సమయంలో వచ్చిపోయె కరెంట్‌తోని అనేక అవస్థలు పడ్డాం. కనీసం నాలుగైదు గంటలైన కరెంటు ఉండేది కాదు. ముఖ్యమంత్రి కేసీఆర్ దయవల్ల ఇప్పుడు మంచి జరిగింది. మాకు ధైర్యం వచ్చినట్లైంది.

**నిరంతరం అంటే నమ్మలేక పోయా**
**టీ వెంకన్న, నాగులవాంచ**



కొద్ది రోజుల నుంచి అందరూ చెప్పారు 24 గంటలు 3హెచ్‌పీ కరెంట్ ఉంటుందని కాని నేను నమ్మలేదు. నేను ప్రస్తుతం కూరగాయల పంటలు మాత్రమే పండిస్తున్నాను. 24 గంటల కరెంటు ఉంటుందని కలలో కూడ అనుకోలేదు. ఇలాంటి సౌకర్యం కల్పించినందుకు ప్రభుత్వానికి ఎంతగానో రుణపడి ఉంటాం.

**రైతుల కష్టాలు తెలిసిన సీఎం**
**బొడ్డు వెంకటేశ్వర్లు, ఆరెంపుల**



అన్నదాతల కష్టాలు తెలిసిన వ్యక్తి సీఎం కేసీఆర్ కావడం వల్లనే నేడు నిరంతర విద్యుత్ సాధ్యమైంది. ముఖ్యమంత్రిగా కే చంద్రశేఖర్‌రావు బాధ్యతలు స్వీకరించన నాటినుంచి నేటి వరకు రైతుల కోసం ఆయన అనేక కార్యక్రమాలు చేపట్టాడు. సీఎం కేసీఆర్‌కు అన్నదాతల కుటుంబాలు ఎంతగానో రుణపడి ఉంటాయి.

**సద్వినియోగం చేసుకోవాలి**
**అత్తోటి ఝాన్సీలక్ష్మీకుమారి**
**జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి**



అన్నదాతలకు కోతలు లేని కరెంట్ ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సౌకర్యం కల్పించింది. ఈ కరెంట్‌ను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఇక రైతులపైనే ఉంది. సీఎం కే చంద్రశేఖర్‌రావు ఎంతో పట్టదలతో ఈ ప్రణాళికను రూపొందించడం జరిగింది. ముఖ్యమంత్రి చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమం పట్ల జిల్లా రైతాంగం తరుపున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం.

# నూతన సంవత్సరంలో అంతా మంచి జరగాలి..: సీపీ




కృష్ణప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న సీపీ తఫ్సీర్, చైర్‌పర్సన్ బెజాఖానమ్

**ఖమ్మం క్రైం, జనవరి1 :** నూతన సంవత్సరంలో కొత్త ఆశలతో అందరి ఆశయాలు నెరవేరాలని పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ అన్నారు. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా సీపీ క్యాంపు కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత పోలీస్ కమిషనర్ కేక్‌కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..అన్ని వర్గాల ప్రజలు ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొని నూతన సంవత్సరానికి స్వాగతం పలకడం జరిగిందన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సకల సంపదలతో, సుఖ సంతోషాలతో కలకాలం సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల బందోబస్తులో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా వ్యవహరించిన పోలీసులను ఆయన అభినందించారు. అనంతరం పోలీస్ అధికారులు, హోంగార్డు ఆఫీసర్లు, మినిస్టీరియల్ స్టాఫ్, తోటి ఉద్యోగులు పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నూతన సంవత్సరంలో మరిన్ని మంచి కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవ చేయాలని సీపీ ఆకాంక్షించారు.

**శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్,**
**సీటీసీలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు..**

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో, పోలీస్

ట్రైనింగ్ సెంటర్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేపీఎం స్కూల్ చైర్‌పర్సన్, సీపీ సతీమణి జెబాఖానమ్, పోలీస్ కమిషనర్ తఫ్సీర్‌ఇక్బాల్‌లు కేక్ కట్ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో సీపీ కేక్ కట్ చేసి ట్రైనీ కానిస్టేబుళ్లను శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ కొల్లు సురేష్‌కుమార్, ఇంటిలిజెన్స్ ఏఎస్పీ బాలకిషన్‌రావు, ఏసీపీలు గణేష్, రాజేష్, ప్రసన్‌కుమార్, నరేష్‌రెడ్డి, ఈశ్వరయ్య, రామానుజం, వెంకటేశ్వర్లు, విజయబాబు, సదానిరంజన్, రాజేష్, సీఐలు విజయకుమార్, ఆంజనేయులు, రమేష్, రాజిరెడ్డి, తిరుపతిరెడ్డి, నాగేంద్రచారి, శ్రీధర్, వెంకటనర్సయ్య, రమేష్, సాంబారాజు, మల్లయ్యస్వామి, అంజలి, కరుణాకర్, ఆర్ఐ నాగేశ్వరరావు, అక్తరున్నీసాబేగం, హనీఫ్, చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్య బ్యాంకులకు దీటుగా 'సహకార' సేవలు..

**రఘునాథపాలెం, జనవరి1 :** వాణిజ్య బ్యాంకులకు దీటుగా సహకార బ్యాంకు సేవలను అందిస్తున్నట్లు డీసీసీబీ బ్యాంక్ ఏబీ మార్గ్ బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలపరిధి వీ వెంకటాయపాలెం సహకార సొసైటీ కేంద్రంలో బ్యాంకు సేవలను మరింత సులభతరం చేసే క్రమంలో మైక్రో ఏజీఎంను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం సంఘం సొసైటీ సభ్యులు, రైతులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం డీసీసీబీ పాలకవర్గ ఏర్పాటుకు ముందు డీసీసీ బ్యాంకు తీవ్ర నష్టాల్లో ఉన్నట్లు చెప్పారు. చైర్మన్‌గా మువ్వా విజయ్‌బాబు బాధ్యతలు చేపట్టిన తరువాత లాభాల్లోకి చేరిందన్నారు. రైతుల శ్రేయస్సు కోసం కేసీఆర్ చేపడుతున్న పథకాలకు మంచి ఆధరణ లభిస్తోందన్నారు. రైతు రుణమాఫీ పథకం ద్వారా ఒక్క వెంకటాయపాలెం సొసైటీలోనే రూ.5.30కోట్లు రుణమాఫీ నేరుగా డబ్బు రూపంలో బ్యాంకుల్లోకి చేరిందన్నారు. అనంతరం మైక్రో ఏటీఎం పని విధానాన్ని సంఘం సభ్యులకు వివరించారు. అనంతరం సొసైటీ చైర్మన్ రావెళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ..సంఘం సభ్యులు బ్యాంకు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రావెళ్ల శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ రావూరి సైదుబాబు, తాతా వెంకటేశ్వర్లు, భారతమ్మ, వైస్ ఎంపీపీ యరగర్ల పద్మ, సూపర్‌వైజర్ రామకృష్ణ, కార్పోరేటర్ చేతుల నాగేశ్వరరావు, టీఆర్ఎస్ నాయకులు ఆవుల కోదండరాములు, 7వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు సంక్రాంతి నాగేశ్వరరావు, జంగాల శ్రీను, తగరం శ్రీను, పత్తిపాటి వెంకటేశ్వర్లు, మొర్రిమేకల కోటయ్య, సొసైటీ సీఈవో తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'టీఆర్ఎస్‌కేవీ'ని బలోపేతం చేయాలి..: ఎమ్మెల్యే

**రఘునాథపాలెం, జనవరి1 :** ఆటో కార్మికులంతా ఐక్యమై టీఆర్ఎస్‌కేవీ ఆటో వర్కర్స్ యూనియన్‌ను బలోపేతం చేయాలని ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం ఖమ్మం నగరం ధంసలాపురంలో ఆటో కార్మికుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాదిమ్మెను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరిచారు. ఆటో కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పాల్వంచ కృష్ణ, 13వ డివిజన్ కార్పొరేటర్ ఆళ్ల నిరీషాఅంజిరెడ్డి, నగర పార్టీ అద్యక్షుడు కమర్తపు మురళి, కే లక్ష్మీనారాయణ, బంధం రాము, ఆటో కార్మిక సంఘం నాయకులు మహేష్, సత్తార్, మల్లయ్య, వీరస్వామి, ఉపేందర్, ప్రసాద్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## అందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలి: ఆర్జేసీ కృష్ణ

**మయూరిసెంటర్:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం ఖమ్మంలో చిన్నారుల మధ్య ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, విద్యా సంస్థల అధినేత ఆర్జేసీ కృష్ణ కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నూతన సంవత్సరం అందరూ సుఖశాంతులతో అష్టఐశ్వర్యాలతో విలసిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్‌వీకే (విద్యుత్)కార్మికులు, టీఆర్ఎస్ కార్యకర్తలు, త్రిలోక్ పాల్గొన్నారు.

## శ్రీచైతన్యలో ఆత్మీయ సమ్మేళనం

**ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి1 :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నగరంలోని చెరుకూరి గార్డెన్స్‌లో శ్రీచైతన్య విద్యాసంస్థల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలతో ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని అలరించారు. విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ... విజయాల్లో సిబ్బంది సంపూర్ణ సహకారం ఉందన్నారు. కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు డీఈవో..**

నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి డీ వాసంతి, ఏడీ మురళీకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మోత్కూరి మధు తదితరులున్నారు.

## కార్పెంటర్స్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ..

**మయూరిసెంటర్ :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని 2018కి చెందిన కార్పెంటర్స్ అసోసియేషన్ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను 17వ డివిజన్ కార్పొరేటర్ పునకొల్లు నీరజ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సంఘం సభ్యులు ఐక్యతతో ఉంటూ ముందుకెళ్లాలని, నూతన సంవత్సరం అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలని ఆమె ఆకాంక్షించారు.

నమస్తే తెలంగాణ దినపత్రిక కు కొత్తగా చందాదారులుగా చేరాలనుకునేవారు మరియు దినపత్రిక మీకు సకాలంలో అందకపోయినా, మా పత్రిక బదులు వేరే పత్రిక వేసిన ఈ క్రింది నంబర్లలో సంప్రదించగలరు

ఖమ్మం : కె.రాంబాబు,(co) : 9182777942 | టి.భద్రం : 9182 777943
ఖమ్మం : 2 & 3 పి.రవికుమార్ : 9182777945 | కె.నాగచంద్ర : 9182777956
ఖమ్మం : 4, బి. సతీష్ : 9182777958 | వైరా : ఎం.కోటేశ్వరరావు : 9676679965
మధిర : ఎన్.గోవిందాచారి : 8096670814 | తల్లాడ : ఐ.కుటుంబరావు : 9182777967
సత్తుపల్లి : సిహెచ్. వెంకన్న : 9182777965 | ఎన్. రాము : 9182777966
E.అజయ్ అసిస్టెంట్ మేనేజర్, సర్క్యూలేషన్ సెల్ : 9182777073

(Dwaraka) https://t.me/telugudailynews

# ఇక ఎవ్రీ డే పవర్ డే...

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 24గంటల విద్యుత్ సరఫరా సక్సెస్
- రైతాంగంలో తొణికిసలాడిన ఆత్మవిశ్వాసం
- రాత్రి వేళల్లో పర్యవేక్షించిన ఇంజనీర్లు



**ఖమ్మం కమాన్‌బజార్, జనవరి 1 :** కొత్త సంవత్సరంలో అడుగుపెడుతున్న ఆనందం.. వ్యవసాయానికి ఎవ్రీ డే పవర్ డేనే అంటూ మరోపక్క రైతుల సంబురాలు.. కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతున్న అర్ధరాత్రి 12.01 గంటలకు తెలంగాణ రాష్ట్రంలో నిరంతర విద్యుత్ సరఫరాకు శ్రీకారం చుట్టింది కేసీఆర్ ప్రభుత్వం. సమైక్య రాష్ట్రంలో తీవ్రమైన విద్యుత్ కొరత ఉండటంతో తెలంగాణ ప్రాంతంలో విద్యుత్ కోతలతో రైతులు, ప్రజానీకం, జనజీవనం పరిస్థితి దుర్భరంగా మారింది. అర్ధరాత్రి పంట పొలాల్లో మోటార్లను ఆన్ చేసుకున్న వెళ్లిన రైతు తిరిగి క్షేమంగా ఇంటికి వస్తాడా అనే నమ్మకం కూడా లేకపోయేది. సరిగ్గా మూడున్నర ఏళ్లలో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పట్టువదలని విక్రమార్కుడిలా వ్యవసాయానికి 24గంటల నిరంతరమైన నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను సరఫరాచేశారు. దేశంలో ఏ రాష్ట ప్రభుత్వాలు చేయనివిధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంక్షేమరంగాలతో పాటు అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేస్తూనే రైతాంగానికి అప్పుల ఊబి నుంచి బయటకు తీసుకొచ్చేందుకు రుణమాఫీ చేయడమే కాకుండా రైతులకు ఆత్మవిశ్వాసం నింపేలా చర్యలు తీసుకుంటున్నారు. విద్యుత్‌రంగంలో తెలంగాణ రాష్ట్రం అవతరించిన నాటికి విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 6.573 మెగావాట్లు ఉంటే మూడున్నర ఏళ్ల పాటు కష్టపడి 2018 జనవరి 1నాటికి 28వేల మెగావాట్లకు తీసుకొచ్చారు. లోటు విద్యుత్ నుంచి మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్దారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భద్రాచలం, సత్తుపల్లి, కొత్తగూడెం, ఖమ్మం డివిజన్లలో 1,31,260 వ్యవసాయ కనెక్షన్లు ఉండగా ఈ కనెక్షన్లు అన్నింటికి సోమవారం అర్ధరాత్రి 12.01గంటల నుంచి ఉచిత 24గంటల విద్యుత్ సరఫరా జరిగింది. ఉమ్మడి జిల్లాలో ఉన్న అన్ని సబ్‌స్టేషన్ల ఫీడర్లకు 24గంటల విద్యుత్ సరఫరాను చేయడంతో రైతులు ఆనందోత్సవాల్లో మునిగితేలారు.

### ఉమ్మడి జిల్లాలో సక్సెస్...

సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాలో ఆదివారం అర్ధరాత్రి నుంచే సబ్ స్టేషన్లలో ఉంటూ 24గంటల ఉచిత విద్యుత్ సరఫరాను అందించారు. ఎన్‌పీడీసీఎల్ సర్కిల్‌లోని ఖమ్మం, సత్తుపల్లి, భద్రాచలం, కొత్తగూడెం, వైరా, రూరల్ డివిజన్‌లలో ఉన్న రైతులకు విద్యుత్ సరఫరాను అందించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తిచేశారు. ఉమ్మడి జిల్లాలోని ప్రస్తుతం 9లక్షల 63వేల 240 విద్యుత్ కనెక్షన్లు ఉండగా అందులో 1లక్షా 31వేల 204 వ్యయసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఖమ్మం డివిజన్‌లో 89వేలు, కొత్తగూడెం డివిజన్‌లో 34,529, మహబూబాబాద్ జిల్లాలో 5,615, భూపాలపల్లి జిల్లాలో 2,047 కనెక్షన్లు ఉన్నాయి. ఈ కనెక్షన్లకు పూర్తి స్థాయి 24గంటల ఉచిత విద్యుత్ సరఫరాను అందించేందుకు గత రెండునెలల నుంచి అన్ని ఏర్పాట్లను చేసి ముందస్తుగా సిద్ధంగా ఉండటంతో విద్యుత్‌సరఫరా సాఫీగా సాగింది. రూ. 22.5 కోట్లతో 30వేల కొత్త వ్యయసాయ కనెక్షన్లకు ఖర్చుచేశారు. ఉమ్మడి జిల్లాలో ఈసారి పంటలు సాఫీగా పండుతాయని రైతులు ఆత్మవిశ్వాసంతో ఉన్నారు.

### 356 వ్యవసాయ పీడర్ల ద్వారా సాఫీగా సాగిన విద్యుత్ సరఫరా...

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రతి విద్యుత్ కనెక్షన్‌కు 24గంటల ఉచిత విద్యుత్‌ను అందించేందుకు ఉమ్మడి జిల్లాలో 102ట్రాన్స్‌ఫార్మర్లను బిగించారు. గతంలో దఫాలు వారీగా విద్యుత్ సరఫరాను అందించడంతో లోడు తక్కువగా ఉండేది. సీఎం కేసీఆర్ రైతులకు 24గంటల విద్యుత్ సరఫరాను అందించాలనే లక్ష్యంతో వేల కోట్లను ఖర్చు చేసి విద్యుత్ ఆధునికీకరణ పనులను చేపట్టారు. ఆదివారం రాత్రి భద్రాచలం, సత్తుపల్లి, ఖమ్మం, కొత్తగూడెం డివిజన్లలో డీఈలు, ఏడీఈలు, విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఆటంకాలు కలుగకుండా పర్యవేక్షించారు. ప్రస్తుతం సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు నిన్నటి రాత్రి 12గంటల నుంచి ఉమ్మడి జిల్లాలో 356 వ్యవసాయ పీడర్ల ద్వారా 1,31,204వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను విద్యుత్ సరఫరా జరిగింది. అయితే ప్రతిరోజు 6.279 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను వినియోగించడం జరిగేది. ప్రస్తుతం 24గంటల విద్యుత్ సరఫరాతో 7.8మిలియన్ యూనిట్ల రీడింగ్ నమోదైందని అధికారులు నివేదికల ద్వారా 'నమస్తే తెలంగాణ'కు తెలిపారు.

## ఉద్యోగుల కృషితోనే 24గంటల విద్యుత్ సరఫరా...



మాట్లాడుతున్న ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ రమేష్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ సరఫరాకు ఎన్‌పీడీసీఎల్ ఉద్యోగుల కృషితోనే విజయం సాధించామని ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ రమేష్ అన్నారు. సోమవారం నగరంలోని విద్యుత్‌శాఖ గెస్ట్‌హౌస్‌లో ఉద్యోగులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు నెలల పాటు డీఈలు, ఏడీఈలు, ఏఈలు క్షేత్రస్థాయిలో పనిచేయడం ద్వారానే రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరాను అందించగలిగామన్నారు. ఎన్‌పీడీసీఎల్ ఉద్యోగులు ఐక్యతతో పనిచేసి రాబోయే రోజుల్లో మిగులు విద్యుత్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ టెక్నీకల్ నంబూరి రామారావు, కమర్షియల్ ఏడీఈ నందరాథోడ్, డీఈలు రవి, కృష్ణ, ఏడీఈ బాలాజీ, వెంకటేశ్వర్లు, ఏఈ ఖాదర్‌బాబా, టీఈఏ రమేష్, 327 నాయకులు గోపాల్, శ్రీనివాస్, 1104 యూనియన్ జిల్లా కార్యదర్శి శేషగిరిరావు, టీఆర్‌ఏస్‌వీకేఎస్ జిల్లా బాధ్యులు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు యావత్ దేశాన్ని ఆకర్షిస్తున్నాయి..

- రాజకీయాలకతీతంగా లబ్ధిదారులకు చేరుతున్నాయి..
- 189మందికి కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ
- వైరా ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్



సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే మదన్‌లాల్

**కారేపల్లి రూరల్, జనవరి 1 :** ముఖ్యమంత్రి కేసీఆర్ రూపొందించిన సంక్షేమ పథకాలు యావత్ దేశాన్ని ఆకర్షిస్తున్నాయని వైరా ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్ అన్నారు. కారేపల్లి తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో 189మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌లాల్ మాట్లాడుతూ.. కల్యాణలక్ష్మి పథకం ఆడపిల్లలు ఉన్న పేదలకు కేసీఆర్ ఇచ్చిన వరమన్నారు. కులమతాలకతీతంగా అన్నివర్గాల వారికి లబ్ధిచేకూరేలా ఈ పథకం ఆడపిల్లల పెళ్ళిళ్ళకు ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. సీఎం కేసీఆర్ పాలన జనరంజకంగా సాగుతోంది కాబట్టే కేంద్రస్థాయి అవార్డులన్నీ తెలంగాణ రాష్ట్రానికే వస్తున్నాయని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపేందుకు సీఎం కేసీఆర్ అహర్నిశలు శ్రమిస్తున్నారని చెప్పారు. తెలంగాణలోని ప్రతీ కుటుంబానికి మేలు జరగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. తెలంగాణలో భవిష్యత్ తరాలకు కూడా సాగునీరు, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందు పక్కా ప్రణాళికలతో మందుకుసాగుతున్నారని తెలిపారు. ప్రజలు మెచ్చేపాలన అందిస్తూ దేశంలోనే నెంబర్‌వన్ సీఎంగా కేసీఆర్ గుర్తింపు పొందారన్నారు. సంక్షేమరంగాలకు టీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, పారదర్శకమైన పాలనతో సీఎం కేసీఆర్ అభివృద్ధిపథంలో ముందుకుసాగుతున్నారని చెప్పారు. వివిధ సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ప్రజాసంక్షేమ రాష్ట్రంగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను తీర్చడం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలన్నీ అద్భుతమైన ఫలితాలనిస్తున్నాయని చెప్పారు. మిషన్ భగీరథ పథకంతో ప్రతీ ఇంటికీ తాగునీరు అందించాలనే లక్ష్యంతో వాటర్ గ్రిడ్ పనులకు శ్రీకారం చుట్టారని, ఆ పథకం పనులన్నీ పూర్తిచేసే దిశగా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు. రైతుల సంక్షేమం కోరి చేపట్టిన మిషన్ కాకతీయ పథకం మంచి ఫలితాలనిచ్చిందని, ఏ ప్రభుత్వమూ చేయలేని పనులను చేసి చూపించిన ఘనత కూడా కేసీఆర్‌కే దక్కిందని చెప్పారు. రాజకీయాలకతీతంగా పథకాలు లబ్ధిదారులకు చేరుతున్నాయంటే ప్రభుత్వం పనితీరు ఎంత పారదర్శకంగా ఉందో స్పష్టమవుతోందన్నారు. రాష్టాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు సీఎం కేసీఆర్ చేస్తున్న కృషిని రాజకీయాలకతీతంగా అభినందించాల్సిన అవసరం అన్ని రాజకీయపార్టీలపై ఉందని చెప్పారు. విద్యా, వైద్య రంగాలలో సమూలమైన మార్పులు తేవడంతో ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ వైద్యం, విద్య నాణ్యతతో అందుతోందని అన్నారు. రాష్ట్రంలో ఏకకాలంలో 546గురుకుల పాఠశాలలను ప్రాంభించి పేదవిద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రభుత్వం చేస్తున్న కృషి చరిత్రాత్మకమన్నారు. రైతును రాజుగా చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఎన్నోకార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. ఎకరానికి నాలుగువేల రూపాయలను పెట్టుబడిగా ఇచ్చే పథకం వచ్చే ఏడాదినుంచీ ప్రారంభమవుతోందని, నేటి నుంచీ రైతులకు 24గంటల విద్యుత్ సరఫరాను ప్రారంభించారని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు ఉన్నం వీరేందర్, సర్పంచులు మండెపుడి రాణి, మత్రు, మంగీలాల్, ఇస్లావత్ భన్సీలాల్, భద్రు, బాణోత్ భన్సీలాల్, ఎంపీటీసీ సభ్యులు బోడా కృష్ణవేణి, ఇమ్మడి రమాదేవి, గడ్డం వెంకటేశ్వర్లు, రమేష్, తహసీల్దార్ తేళ్ళ శ్రీనివాసరావు, ఆర్ఐ యర్రయ్య, టీఆర్ఎస్ మండల అద్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, టీఆర్ఎస్ నాయకులు మచ్చా వెంకటేశ్వరావు(బుజ్జి), మండెపుడి సత్యనారాయణ, హన్మకొండ రమేష్, పాలిక సారయ్య, వాంకుడోత్ జగన్, గుగులోత్ కరణ్‌సింగ్, కొనకండ్ల సత్యనారాయణ, జవ్వాజి శ్రీనివాసరావు, అడపా పుల్లారావు, గౌసుద్దీన్, వెన్ను వెంకటేశ్వర్లు, బుడిగ ప్రభాకర్, పెద్దిబోయిన సురేష్, సోమందుల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## జమలాపురం ఆలయంలో పోటెత్తిన భక్తులు



ఆలయంలో స్వామివారి దర్శనార్థం భారీసంఖ్యలో చేరుకున్న ప్రజలు

**ఎర్రుపాలెం, జనవరి 1 :** కలియుగ వైకుంఠధాముడైన శ్రీనివాసుడు వెలిసిన జమలాపురం క్షేత్రంలో ఆంగ్ల నూతన సంవత్సరాది సందర్భంగా సోమవారం భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామున నుంచే సుమారు 6వేల మంది భక్తులు స్వామివారిని, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. శ్రీవేంకటేశ్వర భక్తమండలి ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత ప్రసాద వితరణ జరిపారు. మధిర మండల పరిధిలోని దెందుకూరు గ్రామానికి చెందిన దొండపాటి పూర్ణ వితరణతో భక్తులకు అన్నదానం నిర్వహించారు. వృద్ధులు, పిల్లలు, పిల్లల తల్లులు, వికలాంగులు సౌకర్యార్థం ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. భక్తులు తమ వాహనాలకు పూజలు చేయించారు. మధిర సీఐ సీ.హెచ్.శ్రీధర్, ఎర్రుపాలెం ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బందోబస్తు చేపట్టారు. ఈ కార్యక్రమాలను ఆలయ చైర్మన్ ఉప్పల శివరాంప్రసాద్, ఆలయ అర్చకులు ఉప్పల శ్రీనివాసాచార్యులు, ధర్మకర్తలు నాగిరెడ్డి వెంకయ్య, పీ.చిట్టిబాబు, టీ.సీతారామయ్య, టీ.వీ.సాంభశివరావు, పీ.వెంకటేశ్వరరావు, వీ.వెంకటప్పారెడ్డి, వాసిరెడ్డి మోహన్‌రావు పర్యవేక్షించారు.

## టెక్నికల్ పోలీసింగ్ వైపు దృష్టి సారించండి...

### వీడియో కాన్ఫరెన్స్‌లో డీజీపీ మహేందర్‌రెడ్డి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సీపీ, పోలీస్ అధికారులు

**ఖమ్మం క్రైం, జనవరి 1 :** టెక్నాలజీని ఉపయోగిస్తూ నేరాలను అరికట్టడానికి టెక్నీకల్ పోలీసింగ్‌వైపు దృష్టి సారించాలని డీజీపీ మహేందర్‌రెడ్డి పోలీస్ అధికారులకు సూచించారు. సోమవారం హైదరాబాద్‌లో టీఎస్‌కాప్ మొబైల్ అప్లికేషన్ (TSCOP mobile) లాంఛనంగా ప్రారంభించి అనంతరం జిల్లాల ఎస్పీలు, కమిషనర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. తెలంగాణ పోలీస్ అతివేగంగా నేరాలు అరికట్టి, స్మార్ట్ పోలీస్ ఆఫీసర్‌గా మార్చేవ్యవస్థను తీసుకొస్తున్నామన్నారు. ఈక్రమంలో పోలీస్ శాఖలోని అన్ని విభాగాల 54 సర్వీసెస్‌లను ఒకే తాటిపైకి తీసుకొచ్చి ఇంటిగ్రేటెడ్ యాప్‌ను రూపొందించడం జరిగిందన్నారు. 2018లో టెక్నికల్ పోలీసింగ్ వైపు దృష్టి సారించినా రాష్ట్ర పోలీస్ ఆలక్ష్యాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసే భాగంగాలో ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. సేఫ్టీ అండ్ సెక్యూరిటీ, అత్యవసరంగా స్పందించి నేరాలు నిరోధించడం, ట్రాఫిక్, ముందస్తు సమాచారం సేకరించడం, నేరాల విచారణ సర్వీసెస్ వినియోగించుకోవడంలో ఈ యాప్ ముఖ్యమైందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్, అడిషనల్ డీసీపీ సురేష్‌కుమార్, ఏసీపీలు గణేష్, నరేష్‌రెడ్డి, రామానుజం, విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

# ప్రజలు సుఖశాంతులతో జీవించాలి : ఎమ్మెల్యే మదన్‌లాల్

**కారేపల్లి రూరల్, జనవరి 1:** నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖశాంతులతో జీవనం గడపాలని భగవంతుడిని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ అన్నారు. కారేపల్లి తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన నూతన సంవత్సరవేడుకల సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపి, మహిళలు ప్రజాప్రతినిధులతో కలసి ఎమ్మెల్యే కేక్ కట్‌చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కులమతాల కతీతంగా అన్ని వర్గాల వారి సంక్షేమాన్ని కోరుతూ అనేక కార్యక్రమాలను అమలుచేస్తుందని తెలిపారు. ప్రజలంతా సుఖంగా ఉండాలని కోరుకుంటూ సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనుల్లో రాజకీయాలకతీతంగా భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఉన్నం వీరేందర్, సింగరేణి సర్పంచి మండెపుడి రాణి, ఎంపీటీసీలు ఇమ్మడి రమాదేవి, బోడా కృష్ణవేణి, తహసీల్దార్ తేళ్ళ శ్రీనివాసరావు, ఆర్ఐ యర్రయ్య, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



కేక్‌కట్‌చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌లాల్, ఎమ్మెల్యే మదన్‌లాల్‌కు బొకే అందజేస్తున్న ముస్లిం మైనార్టీ నాయకులు

**ఘనస్వాగతం...:** కారేపల్లిలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన వైరా ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్‌కు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, జడ్పీటీసీ ఉన్నం వీరేందర్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. మండలంలోని 189 మంది లబ్ధిదారులకు కోటి 30 లక్షల రూపాయల విలువైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేయగా ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి మహిళలు కూడా భారీగానే తరలివచ్చి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. మైనార్టీ మండల అధ్యక్షుడు గౌసుద్దీన్ ఆధ్వర్యంలో ముస్లింలు ఎమ్మెల్యే మదన్‌లాల్‌కు బొకేలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా నూతన సంవత్సర సంబురాలు



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్, ఫిషరీస్ కాలనీలో కేక్ కట్ చేస్తున్న నాయకులు షేక్ పాషా, తదితరులు

**వైరా, నమస్తే తెలంగాణ, జనవరి 1:** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్‌లాల్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకుల మధ్య కేక్ కట్ చేసి నూతన సంవత్సర సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు, వనమా విశ్వేశ్వరరావు, కట్టా కృష్ణార్జున్‌రావు, తన్నీరు జ్యోతి, మాదినేని సునీత, తాతా నిర్మల, షేక్ పాషా, మాదినేని ప్రసాద్, సూర్యదేవర శ్రీధర్, పర్సా వెంకటగౌడ్, తిరపతిరావు, లింగారావు, ముదిగొండ్ల పుల్లయ్య, నూకల ప్రసాద్, మిట్టపల్లి సత్యంబాబు, మాదినేని సాయి, నరేష్, అప్పారావు, కౌసర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు. ఠాగూర్ విద్యాలయంలో కరస్పాండెంట్ సంక్రాంతి సునీతా రవికుమార్ అధ్యక్షతన జరిగిన వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన సంవత్సరం కేక్‌ను కట్ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించగా సంయోగిత, బి.రామక్రిష్ణ, క్రిష్ణారావు, గుంటుపల్లి క్రిష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు. బాలవెలుగులో పమ్మి రాజు కుమార్తె రుచిత పుట్టిన రోజు వేడుకలను అనాధ పిల్లల మధ్య నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న లయన్స్‌క్లబ్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు మరింత ఏకాగ్రత, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వుండ్రు శ్యామ్‌బాబు, బుచ్చిరామారావు, ఏపూరి రాజారావు, నంబూరి మధు, గద్వాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఫిషరీస్ కాలనీలో నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో షేక్ లాల్‌మహ్మద్, రహీం, అక్బర్, నవీన్, వాసు తదితరులు పాల్గొన్నారు.

**టీఆర్ఎస్ ఆధ్వర్యంలో...** స్థానిక బస్టాండ్ సమీపంలోని నాళ్ళ రమేష్ షాపులో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో జెడ్పీటీసీ బొర్రా ఉమాదేవి కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, ముళ్ళపాటి సీతారాములు, దార్న శేఖర్, పోలూరి సైదులు, వూరుకొండ శ్రీను, ముత్తారపు డేవిడ్, రేచర్ల సత్యం, మోదుగు లక్ష్మయ్య, బొర్రా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఠాగూర్ విద్యాలయంలో క్యాలెండర్ ఆవిష్కరణ



వైరా : ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు



ఏన్కూరు : ఎమ్మెల్యేకు టీఆర్ఎస్ నాయకుల శుభాకాంక్షలు



కొణిజర్ల : శుభాకాంక్షలు తెలుపుతున్న నరసింహారావు

## నూతన సంవత్సర వేడుకలు



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే

**కామేపల్లి, జనవరి 1:** కామేపల్లిలో నూతన సంవత్సర సంబురాలు అంబరాన్నంటాయి. మండల కేంద్రంతో పాటు మద్దులపల్లి, ముచ్చర్ల,జాస్తిపల్లి, ఊట్కూర్,జోగ్గూడెం తదితర గ్రామాల్లో న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కాగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను జెడ్పీటిసి మేకల మల్లిబాబుయాదవ్, ఎంపీపీ మాళోత్ సరిరాంనాయక్‌లు శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ నరసింహనాయక్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రాయల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

### కామేపల్లి రూరల్‌లో...

కామేపల్లి రూరల్,జనవరి 1: నూతన సంవత్సర వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించుకున్నారు. మహిళలు అర్ధరాత్రి నుంచే నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ ఇళ్ల ముంగింట అందంగా రంగవల్లులు అందారు. నూతన సంవత్సరానికి ఆహ్వానం అంటూ లిఖించి సంబురాలు జరుపుకున్నారు. గ్రామాల్లోని యువత,చిన్నారులు కేక్‌ను కట్ చేసి మిఠాయిలను పంచుకున్నారు. గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్సై చర్యలు తీసుకున్నారు.

## అగ్రికల్చర్ డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మదన్‌లాల్



**వైరా రూరల్, జనవరి 1 :** తెలంగాణ అగ్రికల్చర్ ఆఫీసర్ 2018 అసోసియేషన్ డైరీని సోమవారం ఖమ్మంలోని ఎమ్మెల్యే మదన్‌లాల్ ఆయన నివాసంలో ఆవిష్కరించారు. పాకెట్ ఫోన్ నెంబర్ బుక్‌ను, గౌరవ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి, హరీష్‌రావు, ఈటల రాజేందర్ జయశంకర్ విశ్వవిద్యాలయంలో విడుదల చేసిన డైరీని అగ్రికల్చర్ ఏడీ శోభన్ బాబు ఎమ్మెల్యే మదన్‌లాల్‌కు అందించారు. ఈ సందర్భంగా మదన్‌లాల్ మాట్లాడుతూ తెలంగాణ అగ్రికల్చర్ ఆఫీసర్ 2018డైరీని ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందని, 2018లో రైతులు సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ అధికారి పవన్‌కుమార్‌తో పాటు పలువురు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలకు శుభాకాంక్షల వెల్లువ



మంత్రి తుమ్మలకు శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్ఎస్ నాయకులు

**వైరా, నమస్తే తెలంగాణ, జనవరి 1:** వైరా ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్‌తో కలిసి వైరా టీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఖమ్మంలోని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాసానికి సోమవారం ఉదయం ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్‌తో కలిసి వెళ్లి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ 2018లో ముఖ్యమంత్రి కేసీఆర్ మరిన్ని సంక్షేమ పథకాలు పేదలకు చేరేవిధంగా చూస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు, వనమా విశ్వేశ్వరరావు, కట్టా కృష్ణార్జున్‌రావు, గుత్తా వెంకటేశ్వరరావు, యల్లంకి సత్యనారాయణ, తన్నీరు జ్యోతి, తాతా నిర్మల, మాదినేని సునీత, మండేపూడి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## మంత్రికి తెరాస నాయకుల శుభాకాంక్షలు



కారేపల్లి...

**కారేపల్లి, జనవరి 1:** మండలానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రంలో గల మంత్రి క్యాంపు కార్యాలయానికి టీఆర్ఎస్ పార్టీ సింగరేణి గ్రామశాఖ అధ్యక్షుడు జవ్వాజి శ్రీనివాసరావు, జిల్లా నాయకుడు మండెపూడి సత్యనారాయణ, వెన్ను వెంకటేశ్వర్లు తదితరులు మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

### కొణిజర్లలో....

**కొణిజర్ల, జనవరి1:** రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్ సహా, మండల తెరాస శ్రేణులు ఎమ్మెల్యేతో కలిసి వెళ్లిన టీఆర్ఎస్ నాయకులు తుమ్మలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ క్షేత్రస్థాయి పార్టీ పటిష్టతకు కార్యకర్తలు నిరంతరం శ్రమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోడపోతుల బాబు, బానోతు నరసింహారావు, వై.చిరంజీవి, చల్లా మోహన్‌రావు, భూక్యా మీటు ఉన్నారు.



కొణిజర్ల ...

## ప్రతిఒక్కరిలో సేవాభావం కలిగి ఉండాలి

**కొణిజర్ల, జనవరి1:** వ్యక్తిగత స్వప్రయోజనాలకే పరిమితం కాకుండా ప్రతిఒక్కరు సేవాభావం కలిగి ఉండాలని తెరాస మహిళా విభాగ జిల్లా నాయకురాలు కీసర పద్మజారెడ్డి అన్నారు. సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని అనంతారంలో 25 మంది పేద మహిళలు, వృద్ధులకు తోటి కార్యకర్తలతో కలిసి దుస్తులు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ తాల్లూరి చిన్నపుల్లయ్య, మహిళా విభాగ నాయకురాలు తన్నీరు శోభారాణి, సరళ, కోమలి తదితరులు ఉన్నారు.

## మద్యాన్ని బహిష్కరించిన గ్రామస్తులు

**ఏన్కూర్, జనవరి 1 :**మండల పరిధిలోని కేసుపల్లి గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా గ్రామంలోని వివిధ బెల్ట్‌షాపుల ద్వారా అమ్మకాలు జరుగుతున్న మద్యాన్ని గ్రామస్తులంతా ఏకగ్రీవంగా తీర్మానించుకొని మద్యం అమ్మకాలకు ఫుల్‌స్టాప్ పెట్టారు. గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు శెట్టిపల్లి నాగేశ్వరరావు మద్యం సేవించడం వల్ల జరిగే అనర్థాలను వివరించడంతో గ్రామస్తులు స్పందించి తీర్మానించారు.



(Dwaraka) https://t.me/telugudailynews

# Mean deviation of 6,7,10,12,13,4,12,16 ?

For Feedback... vijetha.nt@gmail.com

విజేత

SENIOR INTER

## MEASURES OF DISPERSION

Range, mean deviation, variance and standard deviation are some measures of dispersion for ungrouped and grouped data.

Mean of ungrouped data $(\bar{x})$ = $\frac{\text{sum of the observations}}{\text{number of observations}}$

Mean of grouped (Discrete) data $(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ where $N = \Sigma f_i$

**Mean of grouped (Continuous) data** $(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ **where**

$N = \Sigma f_i x_i$ = Midpoints class intervals

Median of the ungrouped data(M) $= (\frac{n+1}{2})$th item, for n is odd

Average of $\frac{n}{2}, \frac{n+1}{2}$th items for n is even

**Median for grouped data (M)** $= l + (\frac{n}{2} - m)\frac{c}{f}$ Median class = class of $\frac{n}{2}$th item, $l$ = lower limit of the median class, C = width of the class interval, f = frequency of the median class, m = cumulative frequency of the class just preceding the median class.

Mean from the deviation method (Short cut method) $\bar{x} = A + C(\frac{\Sigma f_i d_i}{N})$ where A = Assumed mean, C = width of the class, $d_i = \frac{x_i - A}{C}$

**Mean Deviation (M.D) of ungrouped data about mean** $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about median $= \frac{\Sigma|x_i - M|}{n}$

**Mean Deviation (M.D) of ungrouped data about mean** $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of grouped data(discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where M= the xi whose c.f. is equal or just greater than $\frac{N}{2}$ = N = $\Sigma f_i$

**Mean Deviation (M.D) grouped data (continuous data) about mean** $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{N}$ where $\bar{x}$ is calculated mean using step deviation.

Mean Deviation (M.D) of grouped data (discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where $M = l + \frac{c}{f}(\frac{N}{2} - m)$

**variation of grouped (discrete)data** $= \sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n}$

**Standard deviation** $\sigma = \sqrt{\frac{\Sigma(x_i - \bar{x})^2}{n}}$

coefficient of variance = C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

or C.V = $\frac{\text{Standard Deviation}}{\text{Mean}}$

## SHORT ANSWER QUESTIONS

**1.Find the mean deviation for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.**

**Sol:** Given the observations 6, 7, 10, 12, 13, 4, 12, 16 are 8 in number i.e., n = 8

Mean $(\bar{x}) = \frac{6+7+10+12+13+4+12+16}{8} = \frac{80}{8}$ = 10, the deviations from the mean $(x_i - \bar{x})$ are 6-10 = -4, 7-10, = -3, 10-10 =0, 12-10 =2, 13-10 =3, 4 -12 = -8, 12-10 =2, 16-10 =6.

The absolute values of the deviations are 4, 3, 0, 2, 3, 6, 2, 6 The mean deviation about the mean(M.D.) $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

$= \frac{4+3+0+2+3+6+2+6}{8} = \frac{26}{8} = 3.25$

**2. Find the mean deviation about median for the data 13, 17, 16, 11, 13, 10, 16, 11, 18, 12, 17.**

Ans: The ascending order of the observations is 10, 11, 11, 12, 13, 16, 16, 17, 17, 18, the number of observations 11 (odd). Median of the given data is M = $(\frac{11+1}{2})^{th}$observation i.e., 6th term = 13.

The deviations of observations from the median are 13 – 13 =0, 17 -13 = 4, 16-13 =3, 11-13 = -2, 13-13 =0, 10-13 = -3, 16-13 = 3, 11-13 = -2, 18 -13 = 5, 12- 13 = -1, 17-13 =4, the absolute values of the deviations are 0, 4, 3, 2, 0, 3, 3, 2, 5, 1, 4. The men deviation from the median is

M. D = $\frac{\Sigma|x_i - M|}{n}$

$= \frac{0+4+3+2+0+3+3+2+5+1+4}{11} = \frac{27}{11} = 2.45$

**3. Find the variance and standard deviation for the data 5, 12, 3, 18, 6, 8, 2, 10.**

**Sol:** Mean of the given data $\bar{x} = \frac{\Sigma x_i}{N}$ = $\frac{5+12+3+18+6+8+2+10}{8} = \frac{64}{8} = 8$

the deviation of observations from the mean are 5-8 =-3, 12-8 = 4, 3-8 = -5, 18- 8 = 10, 6-8 = -2, 2-8 = -4, 10-8 =2 the absolute values of the deviations are 3, 4, 5, 10, 2, 0, 6, 2

variance $\sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n} = \frac{3^2+4^2+5^2+10^2+2^2+0^2+6^2+2^2}{8} = \frac{9+16+25+100+4+0+36+4}{8} = \frac{194}{8} = 24.25$

standard deviation $\sigma = \sqrt{24.25} = 4.95$

**4. The coefficients of variation of two distributions are 60 and 70 and their standard deviations are 21 and 16 respectively. Find their arithmetic mean.**

**Sol:** Given coefficient of variance of first distribution is C.V = 60

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$=> \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{21}{60} \times 100 = 35$

coefficient of variance of second distribution is C.V = 70

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$=> \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{16}{70} \times 100 = 22.85$

## LONG ANSWER QUESTIONS

**5. Find the mean deviation about the mean for the given data using step deviation method.**

| Marks obtained | 0-10 | 10-20 | 20 - 30 | 30 - 40 | 40-50 |
|---|---|---|---|---|---|
| Num—stu- | 5 | 8 | 15 | 16 | 6 |

**Sol:**

| Class | fi | xi | di = $\frac{x_i - A}{10}$ | fidi | $\lvert x_i - \bar{x}\rvert$ | fi $\lvert x_i - \bar{x}\rvert$ |
|---|---|---|---|---|---|---|
| 0-10 | 5 | 5 | -2 | -10 | 22 | 110 |
| 10-20 | 8 | 15 | -1 | -8 | 12 | 96 |
| 20-30 | 15 | 25 A | 0 | 0 | 2 | 30 |
| 30-40 | 16 | 35 | 1 | 16 | 8 | 128 |
| 40-50 | 6 | 45 | 2 | 12 | 18 | 108 |
| | 50 | | | 10 | | 472 |

N = 50, mean $\bar{x} = A + C\left[\frac{\Sigma f_i d_i}{N}\right] = 25 + 10\left[\frac{10}{50}\right]$ = 25 +2 = 27, mean deviation about the mean

M.D. $= \frac{1}{N}\sum_{i=1}^{5} fi\,|x_i - \bar{x}|$

$= \frac{1}{50}(472) = 9.44$

INTER SPECIAL MATHS - II A

B. LAXMINARAYANA
M.Sc., B.Ed.,
Senior Maths Faculty
9849386253



**6. Calculate the variance and standard deviation of the following continuous frequency distribution.**

| Marks | 30-40 | 40-50 | 50-60 | 60-70 | 70-80 | 80-90 | 90-100 |
|---|---|---|---|---|---|---|---|
| Num-of stu- | 3 | 7 | 12 | 15 | 8 | 3 | 2 |

**Sol:**

| Class | fi | xi | di = $\frac{x_i - 65}{10}$ | $d_i^2$ | fidi | $fid_i^2$ |
|---|---|---|---|---|---|---|
| 30-40 | 3 | 35 | -3 | 9 | -9 | 27 |
| 40-50 | 7 | 45 | -2 | 4 | -14 | 28 |
| 50-60 | 12 | 55 | -1 | 1 | -12 | 12 |
| 60-70 | 15 | 65 | 0 | 0 | 0 | 0 |
| 70-80 | 8 | 75 | 1 | 1 | 8 | 8 |
| 80-90 | 3 | 85 | 2 | 4 | 6 | 12 |
| 90-100 | 2 | 95 | 3 | 9 | 6 | 18 |
| | 50 | | | | -15 | 105 |

N = 50, $\Sigma f_i d_i = -15, \Sigma f_i d_i^2 = 105$

variance $= \sigma^2 = c^2\left[\frac{\Sigma fidi^2}{N} - \left(\frac{\Sigma fidi}{N}\right)^2\right]$

$= 10^2\left[\frac{105}{50} - \left(\frac{-15}{50}\right)^2\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105(50)}{50(50)} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{5250-225}{2500}\right] = \frac{5025}{50} = 201$

standard deviation $\sigma = \sqrt{201} = 14.18$

**7. Find the variance and standard deviation of the following distribution**

| xi | 4 | 8 | 11 | 17 | 20 | 24 | 32 |
|---|---|---|---|---|---|---|---|
| fi | 3 | 5 | 9 | 5 | 4 | 3 | 1 |

**Sol:** N= $\Sigma f_i$ = 3+5+9+5+4+3+1 =30 and $\Sigma f_i x_i$ = 4(3)+8(5)+11(9)+17(5)+20(4)+24(3)+32(1) = 420, $\bar{x} = \frac{\Sigma f_i x_i}{N} = \frac{420}{30} = 14$

| xi | fi | fixi | $x_i - \bar{x}$ | $(x_i - \bar{x})^2$ | $f_i \times (x_i - \bar{x})^2$ |
|---|---|---|---|---|---|
| 4 | 3 | 12 | -10 | 100 | 300 |
| 8 | 5 | 40 | -6 | 36 | 180 |
| 11 | 9 | 99 | -3 | 9 | 81 |
| 17 | 5 | 85 | 3 | 9 | 45 |
| 20 | 4 | 80 | 6 | 36 | 144 |
| 24 | 3 | 72 | 10 | 100 | 300 |
| 32 | 1 | 32 | 15 | 225 | 324 |

Variance $\sigma^2 = \frac{\Sigma fi(x_i - \bar{x})^2}{n} = \frac{1374}{30} = 45.8$

Standard deviation $\sigma = \sqrt{45.8} = 6.77$

## PRACTICE QUESTIONS

1.Find the mean deviation about the mean for the 38, 70, 48, 40, 42, 55, 63, 46, 64, 45.

2. Find the mean deviation about the mean for the 3, 6, 10, 4, 9, 10.

3. Find the mean deviation about median for the data 4, 6, 9, 3, 10, 13, 2.

4. Find the mean deviation about median for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

5. Find the variance and standard deviation for the data 6, 7, 10, 12, 13, 4, 8, 12.

6. Find the mean deviation about the mean for the following continuous distribution.

| Marks | 0-10 | 10-20 | 20-30 | 30-40 | 40-50 | 50-60 | 60-70 |
|---|---|---|---|---|---|---|---|
| Num-suts. | 6 | 5 | 8 | 15 | 7 | 6 | 3 |

7. Find the mean deviation about the mean for the following continuous distribution.

| Sales | 40-50 | 50-60 | 60-70 | 70-80 | 80-90 | 90-100 |
|---|---|---|---|---|---|---|
| Num-compa ines | 5 | 15 | 25 | 30 | 20 | 5 |

8. The mean of 5 observations is 4.4, their variance is 8.24. If three observations are 1, 2 and 6, then find the other two observations.

9. The arithmetic mean and standard deviation of a set of 9 items are 43 and 5 respectively. If an item of value 63 is added to that set, find the new mean and standard deviation of 10 items.

12. రిఫ్రిజిరేటర్లలో నిలువ ఉంచిన పండ్లు, కూరగాయలు, గుడ్లు ఎక్కువ కాలం పాడవకుండా ఉంటాయి. ఎందుకు? (ఏఎస్-2)
13. నిర్మాణక్రియ, విచ్ఛిన్నక్రియకు సరైన ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
14. పీల్చేగాలిలో ఆమ్లజని, నత్రజని ఎంత శాతం ఉంటాయి? వదిలే గాలిలో ఆ వాయువులు తక్కువగా ఉండటానికి కారణం? (ఏఎస్-1)
15. కేంద్రకపూర్వ జీవుల్లో మైటోకాండ్రియా లేనప్పటికీ శక్తి ఉత్పత్తి అవుతుంది? ఎలా? (ఏఎస్-2)

| శ్వాసాంగం | శ్వాసక్రియ విధానం | జరుపుకునే జీవి |
|---|---|---|
| చర్మం | చర్మీయ శ్వాసక్రియ | అమీబా, కప్ప, వానపాము, జలగ |
| మొప్పలు | జల శ్వాసక్రియ | కప్ప, చేప, టాడ్‌పోల్, రొయ్య, పీత |
| ఊపిరితిత్తులు | పుపుస శ్వాసక్రియ | కప్ప, పక్షులు, సరీసృపాలు, క్షీరదాలు |
| వాయునాళం | వాయునాళ శ్వాసక్రియ | కీటకాలు |

**పై పట్టికలో ఉన్న సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)**
ఎ) పుపుస శ్వాసక్రియ విధానంలో సహాయపడే శ్వాసాంగం ఏది?
బి) ఒకటి కన్నా ఎక్కువ శ్వాసాంగాలు కలిగిన జీవి ఏది?
సి) బొద్దింకలో శ్వాసక్రియకు సహకరించు నిర్మాణం ఏది?
డి) జలచర జీవులలో ఏ భాగాలు శ్వాసక్రియకు తోడ్పడతాయి?




# ఏ జీవిలో ఆస్యకుహరం అదనపు శ్వాసావయవం?

మహమ్మద్ సలీం షరీఫ్
మండల విద్యాధికారి, నడిగూడెం.
సూర్యాపేట జిల్లా -
9948506786.



(Dwaraka) https://t.me/telugudailynews

## పోషణ - ఆహార సరఫరా వ్యవస్థ

### 4 మార్కుల ప్రశ్నలు

1. ఆకులలో పిండి పదార్థం ఏర్పడుతుందని రుజువుచేసే ప్రయోగంలో వాడే రసాయనాలను తెలిపి, ప్రయోగ ఫలితాలను వివరించండి? (ఏఎస్-3)
2. కిరణజన్య సంయోగక్రియలో కాంతి, నిష్కాంతి చర్యలు జరిగే క్రమాన్ని నీకు తెలిసిన విధానంలో రాయండి? (ఏఎస్-1)
3. మానవుని జీర్ణవ్యవస్థ ఫ్లో చార్టు సహకారంతో మార్గాన్ని తెలుపుతూ ఆహారం పొందే మార్పులను ఊహించి వివరించండి? (ఏఎస్-3)
4. పట్టికలో ఇచ్చిన సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి? (ఏఎస్-4)


| విటమిన్ | లోపంతో వచ్చే వ్యాధి | లభించే పదార్థాలు |
|---|---|---|
| విటమిన్-సి | స్కర్వీ | పుల్లని పండ్లు, ఉసిరి, జామ, ఆకుకూరలు |
| విటమిన్ - $బి_{12}$ | హానికర రక్తహీనం | జీర్ణవ్యవస్థలో ఉండే బ్యాక్టీరియా |
| విటమిన్ - డి | రికెట్స్ | కాలేయం, గుడ్లు, సూర్యకాంతి |
| విటమిన్ - $బి_2$ | గ్లాసైటిస్ | పాలు, గుడ్లు, మూత్రపిండం, ఆకుకూరలు |

ఎ) పుల్లని పండ్లలో అధికంగా లభించే విటమిన్ ఏది?
బి) సూర్యకాంతి ఏ విటమిన్‌కు ప్రధాన ఆధారం?
సి) సయనోకొబాలమిన్‌ను ఏవి తయారు చేస్తాయి?
డి) నాలుక పెచ్చుడం, నోటి మూలలు పగలడం ఏ వ్యాధి లక్షణాలు?

5. పోషకాహారలోప వ్యాధులు చిన్నపిల్లల్లో అధికంగా ఎందుకు కలుగుతాయో వివరించి క్వాషియార్కర్, మెరాస్మస్ వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు తెలపండి? (ఏఎస్-1)
6. పిండి పదార్థంపై లాలాజల ప్రభావాన్ని తెలిపే ప్రయోగాన్ని పెరిస్టాలిక్ చలనాన్ని వివరిస్తూ పేర్కొనండి? (ఏఎస్-3)

### 2 మార్కుల ప్రశ్నలు


1. స్థూలకాయత్వంతో బాధపడుతున్నాడు. ఊబకాయం ఎందుకు సంభవిస్తుంది? నివారణ చర్యలు తెలుపండి? (ఏఎస్-1)
2. నోటిలో ఆహారం సరళీకృతం కావడానికి ఉన్న అనుకూలనాలు ఏవి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియకు అవసరాన్ని, బాహ్య అంతర కారకాలను సమీకరణం సహకారంతో వివరించండి? (ఏఎస్-1)
4. క్లోమగ్రంథిని మిశ్రమ గ్రంథి అని నీవు ఏ విధంగా సమర్థిస్తావు?
5. కింది పటంలోని ఎ, బి, సి లను గుర్తించండి?




6. మొక్కల ప్రాముఖ్యత ఈ ఆవరణ వ్యవస్థలో అత్యధికంగా ఉంది. దీనిని సమర్థించడానికి మొక్కల పెంపకానికి సంబంధించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-6)
7. నీకు సంబంధించిన, నీవు గమనించిన జీర్ణవ్యవస్థ, కాలేయ సంబంధ వ్యాధుల గురించి గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు?(ఏఎస్-2)
8. కస్కూటా మొక్కలో నీవు గుర్తించిన ప్రత్యేక లక్షణాలు, పరాన్న జీవపోషణకు ఏ విధంగా అనుకూలిస్తాయో రాయండి?(ఏఎస్-4)


### 1 మార్కు ప్రశ్నలు

1. కైమ్ అంటే ఏమిటి? మానవ జీర్ణవ్యవస్థలో ఇది ఎక్కడ ఏర్పడుతుంది? (ఏఎస్-1)
2. స్వయం పోషకాలు అంటే ఏమిటి? ఉదాహరణలివ్వండి. (ఏఎస్-1)
3. పరపోషకాలు అంటే ఏమిటి? ఏ మొక్కలు ఈ లక్షణాన్ని ప్రదర్శిస్తాయి? (ఏఎస్-1)
4. ఫొటోఫాస్ఫారిలేషన్ ఏ క్రియలో జరుగుతుంది? (ఏఎస్-1)
5. కింది పటం చిన్నపేగులోని ఒక భాగం. దీని పేరేమిటి? (ఎఎస్-5)



**పదో తరగతి ప్రత్యేకం జీవశాస్త్రం**

6. కిరణజన్య సంయోగక్రియలో ఆమ్లజని వెలువడటాన్ని నిరూపించే ప్రయోగంలో హైడ్రిల్లా మొక్కలను ఉపయోగించడానికి కారణాలు ఏవి? (ఏఎస్-3)
7. జీర్ణ గ్రంథుల్లో అతిపెద్ద గ్రంథి ఏది? దాన్నుంచి ఏ ఎంజైమ్‌లు విడుదలవుతాయో రాయండి? (ఏఎస్-1)
8. కింది పటంలోని భాగాలను గుర్తించండి?



9. రోగికి తక్షణశక్తిని ఇవ్వడం గురించి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)

## శ్వాసక్రియ - శక్తి ఉత్పాదన సంస్థ

### 4 మార్కుల ప్రశ్నలు


| 1. వాయు ప్రసార మార్గం దాని ప్రాముఖ్యత | |
|---|---|
| నాసికాకుహరం | వాయువును వడపోస్తుంది, దుమ్ము, ధూళి వేరవుతాయి. |
| స్వరపేటిక | స్వర తంత్రులుంటాయి, మాట్లాడటం, పాటలు పాడటం చేస్తాయి. |
| వాయునాళం | ఊపిరితిత్తుల వరకు గాలిని తీసుకెళ్లే మార్గం |
| వాయుకోశ గోణులు | వాయు మార్పిడి జరుగుతుంది, చాలా చిన్న ప్రమాణాలు. |

పై పట్టికలోని సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పీల్చేగాలిలో దుమ్ము, ధూళి ఎక్కడ వడపోయబడతాయి?
బి) చక్కగా పాటలు పాడటానికి, మాట్లాడటానికి సహకరించే నిర్మాణం ఏది?
సి) వాయునాళానికి మరో పేరు?
డి) ఊపిరితిత్తులకు ప్రమాణాలు అని వేనినంటారు?


2. మానవునిలో శ్వాసక్రియ జరుగడానికి ఉపజిహ్విక, పక్కటెముకలు, డయాఫ్రమ్ ఏవిధంగా సహకరిస్తాయో ఊహించి రాయండి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియ, శ్వాసక్రియకు మధ్య భేదాలు రాయండి? (ఏఎస్-1)
4. శ్వాసక్రియ ప్రాముఖ్యతను వివరిస్తూ మొక్కల్లో ఉన్న శ్వాసక్రియ యంత్రాంగాన్ని వివరించండి? (ఏఎస్-1)
5. వాయుగోణుల్లో శ్వాస వాయువుల మార్పిడికి వ్యాపన పద్ధతి ఎలా సహకరిస్తుం దో పట సహాయంతో వివరించండి? వాయుగోణు లు సక్రమంగా పనిచేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏవి? (ఏఎస్-5)
6. కణశ్వాసక్రియ అంటే ఏమిటి? అది జరుగడంలో కణంలోని ఏ భాగం ప్రముఖపాత్ర వహిస్తుంది? దానికి సంబంధించి నీకు తెలిసిన అంశాలు తెలపండి?
7. మానవుని వాయుప్రసార మార్గంలోని భాగాలు, వాటి విధులను వివరించండి? (ఏఎస్-1)

### 2 మార్కుల ప్రశ్నలు


1. కింది పటంలో బాణాలు సూచిస్తున్న భాగాలు గుర్తించండి? (ఏఎస్-5)




2. వాయుగోణులలో వాయువుల మార్పిడి విషయమై నీవు తెలుసుకున్న విషయాలు ఏవి? (ఏఎస్-2)
3. వాయుగత వేర్ల ఆవశ్యకతను తెలుపుతూ ఈ రకమైన వేళ్లు ఏ మొక్కలో గమనించారో తెల్పండి? (ఏఎస్-1)
4. మైటోకాండ్రియాను కణశక్త్యాగారం అని ఎందుకంటారు? మైటోకాండ్రియా నిర్మాణంలో ముడుతలుపడిన భాగం పేరు, దాని విధి తెల్పండి? (ఏఎస్1)
5. గుట్కా వాడకం, పొగాకు ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యానికి ప్రమాదమని నీ బాధ్యతగా భావించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-3)
6. ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, నివారణ చర్యల గురించి డాక్టర్‌ను ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)
7. కింది పటంలో ఎ, బి స్థానంలో ఉండాల్సిన భాగాలేవి? (ఏఎస్-5)




8. ఏ వాయువు సున్నపునీరు రంగును పాలవలే తెల్లగా మారుస్తుంది? ఈ పరీక్షను ఏ సందర్భంలో ఉపయోగిస్తారు? (ఏఎస్-3)
9. కిణ్వనం లేదా పులియడం అనేది ఏ రకమైన శ్వాసక్రియగా నీవు భావిస్తావు? ఏవైనా రెండు ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
10. క్లోరోఫిల్, హిమోగ్లోబిన్ మధ్య ఉండే అణువులు ఏవి? అవి ఏ విధంగా ఉపయోగపడతాయి? (ఏఎస్-1)
11. శ్వాసక్రియ విధానంలో డయాఫ్రమ్, పక్కటెముకల పాత్రను నీవు ఏ విధంగా అభినందిస్తావు? (ఏఎస్-6)
12. ఉపజిహ్విక విధిని నీవు అతి ప్రధానమైనదిగా ఊహిస్తే అది సమంజసమేనని ఎలా సమర్థిస్తావు? (ఏఎస్-2)
13. పక్క పటంలోని రెండు పరీక్ష నాళికలలో ఏవి నింపబడి ఉన్నాయి?



### 1 మార్కు ప్రశ్నలు

1. లెవోయిజర్ తన ప్రయోగం ద్వారా విడిచే గాలిలో ఏ వాయువు ఉంటుందని తెలియజేశాడు? (ఏఎస్-1)
2. ఊపిరితిత్తుల క్రియాత్మక, నిర్మాణాత్మక ప్రమాణంగా దేనిని భావిస్తావు? (ఏఎస్-1)
3. స్వరపేటికను శబ్దపేటిక అనడాన్ని సమర్థిస్తూ వ్యాఖ్య రాయండి? (ఏఎస్-1)
4. రాత్రిపూట చెట్ల కింద పడుకోవద్దని పెద్దలు అంటుంటారు దానికి గల శాస్త్రీయ కారణం ఊహించి రాయండి? (ఏఎస్-2)
5. మానవ కండరాలలో ఏ ఆమ్లం చేరడం వల్ల అది కండర నొప్పికి దారి తీస్తుంది? (ఏఎస్-1)
6. అవాయు శ్వాసక్రియ ప్రయోగంలో వేడిచేసి చల్లార్చిన గ్లూకోజ్‌ను ఎందుకు ఉపయోగిస్తారు. ఊహించి తెల్పండి? (ఏఎస్-2)
7. శ్వాసక్రియ అనేది ఒక విధమైన దహనక్రియ అని ఏ శాస్త్రవేత్త పేర్కొన్నారు? (ఏఎస్-1)
8. శీతాకాలంలో చలికోటు వేసుకున్నప్పుడు వెచ్చగా ఉంటుంది? కారణం? (ఏఎస్-1)
9. మొక్కల్లో ఉండే పత్రాల్లో ముక్కు ఉంటుందని కౌశిక్ చెప్పాడు. మరి పత్రంలో ఉండే ఆ ముక్కు ఏమై ఉండవచ్చు? దాని గురించి రాయండి? (ఏఎస్-2)
10. ఆస్యకుహరం ఏ జీవిలో అదనపు శ్వాసావయవం? ఎందుకు? (ఏఎస్-1)
11. మాంగ్రూవ్ మొక్కలు దేని ద్వారా శ్వాసిస్తాయి? ఎందుకు? (ఏఎస్-1)

(Dwaraka) https://t.me/telugudailynews

# అంబరాన్నంటిన న్యూ ఇయర్ సంబురాలు






సత్తుపల్లి టౌన్: కేక్ కట్ చేస్తున్న కేపీఆర్ విద్యాసంస్థల బాధ్యులు, నూతన సంవత్సర వేడుకల్లో చిన్నారులు, కల్లూరు: కేక్ కట్ చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు, వేంసూరు: ఎబినేజర్ చర్చిలో కేక్‌ను కట్ చేస్తున్న చిన్నారులు

**సత్తుపల్లి, నమస్తే తెలంగాణ/సత్తుపల్లి టౌన్/పెనుబల్లి/కల్లూరు/తల్లాడ/వేంసూరు, జనవరి 1:** నూతన సంవత్సర సంబరాలు ఆదివారం రాత్రి పట్టణంలో అంబరాన్నంటాయి. కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు అన్ని వర్గాల ప్రజలు ముందస్తు ఏర్పాట్లు చేసుకున్నారు. సమూహాలుగా ఏర్పడిన ప్రజలు కేక్‌లు, మిఠాయిలు, భోజన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండి అర్ధరాత్రి నూతన సంవత్సరానికి కేక్ కట్ చేసి స్వాగతం పలికారు. మండల, పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లోని కాలనీ వాసులు రాత్రి సమయంలో డ్యాన్స్ పోటీలు, సాంస్కృతిక పోటీలను నిర్వహించుకుని నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. చైర్‌పర్సన్ దొడ్డాకుల స్వాతి గోపాలరావు ఆధ్వర్యంలో 14వ వార్డులోని జలగం నగర్‌లో చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి ఆనందోత్సహాలను పంచుకున్నారు. మహిళలు ఇళ్ళ ముంగిట రంగురంగుల కళాకృతులతో 2017కు గుడ్‌బై చెపుతూ 2018కి స్వాగతం పలికారు. పట్టణ సీఐ వెంకటనర్సయ్య ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు పటిష్టమైన బందోబస్తును నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, రోడ్డుప్రమాదాలు చోటు చేసుకోకుండా పెట్రోలింగ్ నిర్వహించారు.

**కేపీఆర్‌లో నూతన సంవత్సర వేడుకలు**

**సత్తుపల్లి టౌన్:** పట్టణంలోని కేపీఆర్ గౌతమ్ పాఠశాలలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వస్త్రాలంకరణతో పాటు ఒకరికొకకు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాఠశాల చైర్మన్ కొప్పుల ప్రసాద్ రెడ్డి కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో కొత్త ఒరవడిని సృష్టించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మందపాటి ప్రభాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎస్‌కే.ఇస్మాయిల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా కృషి బైపాస్ రోడ్డులో కొందరు చిన్నారులు నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి నృత్యాలు చేస్తూ వేడుకలను నిర్వహించారు. మండలంలోని గంగారం 15వ బెటాలియన్‌లో పటాలపు సహాయ దళాధిపతి అనిల్‌కుమార్ నాయక్ కేక్ కట్ చేసి సిబ్బందికి, అధికారులకు పంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వీ.నర్సింహారావు, పాపారావు, వెంకటేశ్వర్లు, రవీందర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



కల్లూరు: మంత్రి తుమ్మలకు శుభాకాంక్షలు తెలుపుతున్న పసుమర్తి

**దేవాలయాల్లో ప్రత్యేక పూజలు**

**పెనుబల్లి:** నూతన సంవత్సరం సందర్భంగా మండలవ్యాప్తంగా దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీఎం బంజరులో ఉన్న శ్రీరాజసాయి మందిరం, శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయం, బయ్యన్నగూడెంలోని శ్రీరమాసహిత సత్యనారాయణ స్వామి దేవాలయం, పెనుబల్లిలోని శ్రీకోదండ రామాలయం, మొండికుంటలో శ్రీరామాలయం తదితర దేవాలయాల్లో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆయా దేవాలయాల అర్చకులు నూతన సంవత్సరంలో అందరికీ దేవుని అనుగ్రహం ఉండేలా చూడాలని ఆశీర్వదించారు. వీఎం బంజరు సాయిబాబా దేవాలయంలో ఆలయ చైర్మన్ జెన్నారెడ్డి విజయ, నీలాపు ఉమారాణి, చింతల సుశీల, విజయ, లక్ష్మీ, నర్సింహారెడ్డి, సుబ్రమ్మణ్యం, వెంకటరెడ్డి, రాధిక, కళ్యాణిలు పాల్గొన్నారు.

**కల్లూరు మండలంలో...**

**కల్లూరు:** నూతన సంవత్సరం సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, సత్తుపల్లి డివిజన్ ఆత్మకమిటీ చైర్మన్ కట్టా అజయ్‌బాబులు నూతన సంవత్సర కేక్ కట్ చేసి కార్యకర్తలు, నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. టీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు లక్కినేని కృష్ణ నివాసంలో టీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు ఎస్‌డీ.రవూఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం రామారావు మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా నాయకులు, కార్యకర్తలకు మంచి జరగాలని ఆ దేవుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలో ఆదివారం జరిగిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు మండల పార్టీ తరుపున నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు లక్కినేని కృష్ణ, మాజీ ఎంపీపీ అత్తునూరి రంగారెడ్డి, మైనార్టీ నాయకులు ఎస్‌కే.యాకూబ్ అలీ, చిన్న కొరుకొండి సొసైటీ చైర్మన్ చావా వెంకటేశ్వరరావు, సంజీవ రెడ్డి, కుసునూరి శ్రీనివాసరావు, నర్వనేని అంజయ్య తదితరులున్నారు.

**తుమ్మలకు శుభాకాంక్షలు తెలిపిన పసుమర్తి**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని స్థానిక టీఆర్ఎస్ నాయకులు, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు పసుమర్తి చందర్‌రావు సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి బోకేను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, సత్తుపల్లి మండల అధ్యక్షులు చల్లగుళ్ళ నర్సింహారావు, ప్రముఖ విద్యావేత్త, మిస్ట్ కళాశాల అధినేత చలసాని సాంబశివరావు, గాదె సత్యం తదితరులున్నారు.

**తల్లాడ మండలంలో...**

**తల్లాడ:** నూతన సంవత్సర వేడుకలను సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తెల్లవారుజాము నుంచే దేవాలయాలకు, చర్చిలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు రంగవల్లులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. కార్యాలయాల్లో అధికారులు కేక్‌లు కట్ చేసి వేడుకలు నిర్వహించారు. తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై మేడా ప్రసాద్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**వేంసూరు మండలంలో...**

**వేంసూరు:** నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2018 నూతన సంవత్సర వేడుకలను ప్రజలు వివిధ చర్చిల్లో, దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, ప్రార్ధనలు నిర్వహించారు. 2018 నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా గామాల్లో యువత, పెద్దలు కేరింతలు కొడుతూ, బాణాసంచా కాల్చుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేంసూరులోని ఆర్‌సీఎం, సీఎస్ఐ, ఎబినేజర్ ప్రార్ధన మందిరాల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేసారు. ఎబినేజర్ ప్రార్ధన మందిరంలో పాస్టర్ ఆకుల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో చిన్నారులచే కేక్‌ను కట్ చేసి 2018లో ప్రతి ఒక్క కుటుంబంలో సుఃఖ శాంతులతో పాటు ఆర్థిక ఇబ్బందులు, అభివృద్ధిలో ముందుండాలని ఆకాంక్షించారు. ఎంపీపీ మోటపోతుల జగన్నాధం, జడ్పీటీసీ గుగులోతు భాషానాయక్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్ది జగన్మోహన్‌రావు, మండల ఉపాధ్యక్షులు మందపాటి వేణుగోపాల్ రెడ్డి, తహసీల్దార్ ఎన్‌టీ.ప్రకాశ్, ఎంపీడీవో బీ.గోవిందరావు, ఏవో వై.శ్రీనివాసరావు, ఎస్ఐ పీ.వెంకన్న మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కొత్త సంవత్సరంలో అంతా మంచే జరగాలని కోరారు.






సత్తుపల్లి: కేక్ కట్‌చేస్తున్న చైర్‌పర్సన్ దొడ్డాకుల స్వాతి గోపాలరావు, పెనుబల్లి: సాయిబాబా దేవాలయంలో పూజలు చేస్తున్న మహిళలు, తల్లాడ: కేక్ కట్ చేస్తున్న ఎస్సై మేడా ప్రసాద్, సత్తుపల్లి: కేక్‌ను కట్ చేస్తున్న ఏసీపీ భల్లా రాజేష్, సీఐ వెంకటనర్సయ్య, వసంత్ కుమార్

## పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

**కల్లూరు, జనవరి 1:** పీఆర్‌టీయూ 2018 సంవత్సరం క్యాలెండర్, డైరీని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చలపతిరావు, రంగారావులు సోమవారం ఆవిష్కరించారు. స్థానిక అంబేద్కర్ నగర్ యుపీఎస్ ప్రాథమికోన్నత పాఠశాలలో మండల అధ్యక్ష, కార్యదర్శులు పాకాల రమేష్, వరకా రామారావుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఎంఈఓ కాకర్ల రంగారావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. అదే విధంగా ఊట్కూరు జగన్నాధరావు వితరణగా అందించిన ప్యాకెట్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

**ఉపాధ్యాయులకు బ్యాగుల వితరణ**

ఖమ్మంలో నూతనంగా ఏర్పాటు చేసిన జాబిశెట్టి హాస్పటల్ పట్టణానికి చెందిన జాబిశెట్టి శ్రీనివాసరావు ఏర్పాటు చేయడంతో మండలానికి చెందిన సుమారు 300 మంది ఉపాధ్యాయులకు ఉచితంగా బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమానికి జాబిశెట్టి హాస్పటల్‌కు చెందిన అర్ధోపెడిక్ డాక్టర్ గౌతమ్, జాబిశెట్టి శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు కృష్ణమోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలివేరు కృష్ణారావు, జిల్లా కార్యదర్శి బోబోలు శ్రీనివాసరావు, రాధాకృష్ణ తదితరులున్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన యంగ్‌స్టార్ సొసైటీ



**పెనుబల్లి:** మండలంలోని ముత్తగూడెం గ్రామానికి చెందిన సీయోలు ప్రార్ధన మందిరానికి యంగ్‌స్టార్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామానికి చెందిన 45మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ అందజేసి, అన్నదానం చేశారు. దుప్పట్లు పంపిణీ చేసి, అన్నదానం చేసారు. నూతన సంవత్సరంలో వృద్ధులు, పేదలు సంతోషంగా ఉండాలని ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని యంగ్‌స్టార్ యూత్ అధ్యక్షుడు వేమిరెడ్డి లక్ష్మారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్లు కే.ప్రేమ్‌దాస్, ఎం.ప్రసాద్, కే.నోవా, సీయోనా, ప్రభాకర్ రెడ్డి, కాళీ, జీవరత్నం పాల్గొన్నారు.

## అంతరాలు లేని సమాజం రావాలి

**తల్లాడ, జనవరి 1:** అంతరాలు లేని సమాజం కావాలని ప్రముఖ సినీ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు. మండలంలోని అన్నారుగూడెంకు చెందిన దాసరి పద్మ స్మారక యువజన సమాఖ్య లీలా చారిటబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆయన హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సినీదర్శకుడు రేలంగి నరసింహారావు, కత్తి మహేష్, ఆదిత్య, సమైఖ్య అధ్యక్షుడు గుమ్మా నరేష్, తిగుళ్ల నరసింహారావు, తోట కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## చర్చిలో స్వీట్లు పంపిణీ చేసిన సర్పంచ్



మాట్లాడుతున్న కీసర వేంకటేశ్వరరెడ్డి

**కల్లూరు, జనవరి 1:** నూతన సంవత్సరం సందర్భంగా శాంతినగర్ యూఈఎమ్ మందిరంలో పాస్టర్ ఎం.సుదర్శనం చర్చిలో స్థానిక సర్పంచ్ భరోతు సుజాత, ఎంపీ అనుచరుడు కీసర వెంకటేశ్వర రెడ్డి, భరోతు రాములు క్రైస్తవ సోదరులకు స్వీట్లు పంపిణీ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ భరోతు సుజాత, కీసర వెంకటేశ్వర రెడ్డి, రామును చర్చి పాస్టర్లు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొలగాని తిరుపతిరావు, వార్డు సభ్యులు ఉబ్బన వెంకటమ్మ, షేక్ మీరాబీ, శాంతినగర్ వాసులు యంగల వెంకటేశ్వర్లు, కే.వీరస్వామి, కే.కృష్ణ, కే.శ్రీనివాస్, కే.వెంకటేశ్వర్లు, కే.సురేష్, కే.నాగరాజు తదితరులున్నారు.

(Dwaraka) https://t.me/teluguDailynews

# పార్టీ ఆఫీస్ దేవాలయం..!

## ఖమ్మంలో టీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం



సభలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల వేదికపై ఎమ్మెల్యేలు అజయ్‌కుమార్, జలగం వెంకటరావు, మదన్‌లాల్, తాటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బాలసాని లక్ష్మీనారాయణ, తక్కెళ్లపల్లి రావీందర్‌రావు, నూకల నరేష్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ కవిత, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, విత్తనాభివృద్ధి సంస్థ కొండబాల కోటేశ్వరరావు, ఐడీసీ చైర్మన్ బుడాన్ బేగ్, గ్రంథాలయ చైర్మన్లు ఖమర్, దిండిగాల రాజేందర్ నాయకులు ఆర్‌జేసీ కృష్ణ తదితరులు ఉన్నారు...

**ఖమ్మం ప్రధానప్రతినిధి, నమస్తేతెలంగాణ :** నగరంలో నూతనంగా నిర్మించిన టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం దేవాలయం లాంటిది. తెలంగాణ సాధకుడు, ప్రభుత్వాధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయాలు నెరవేర్చేందుకు, జిల్లా నాయకులు, కార్యకర్తల కోసమే పార్టీ కార్యాలయాన్ని నిర్మించామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మంలోని ఎన్నెస్పీ ప్రాంతంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన టీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం (తెలంగాణ భవన్)ను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పార్టీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. వేద పండితులు మంత్రోచ్చారణలతో, పూర్ణకుంభంతో తుమ్మలకు స్వాగతం పలుకగా, మహిళలు తిలకం దిద్ది ఆహ్వానించగా ప్రారంభోత్సవ వేడుక కన్నుల పండువగా సాగింది. తొలుత పార్టీ ఆఫీస్‌లో మంత్రి ఆశీనులవ్వగా, ఆవరణలో టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కెళ్లపల్లి రవీందర్‌రావు గులాబీ జెండాను ఎగురవేశారు. అనంతరం అక్కడే పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ బుడాన్‌బేగ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక సభావేదిక మీదనుంచి తుమ్మల ప్రసంగించారు. జిల్లా పార్టీ కార్యాలయానికి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో శంకుస్థాపన చేయించి, ఏడాదిలోపే నిర్మాణం పూర్తి చేయించామన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన టీఆర్ఎస్ నాయకత్వానికి, కార్యకర్తలకు పార్టీ ఆఫీస్ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.

### పార్టీ పదవుల్లో ఉద్యమకారులకు అవకాశం..

తెలంగాణలో మొత్తం 47 కార్పొరేషన్‌లకు భర్తీచేసిన నామినేటెడ్ పోస్టుల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ స్వరాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులకే అధిక ప్రాధాన్యత ఇచ్చారని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. జిల్లా విషయానికి వస్తే ముందుగా మాటిచ్చిన ఇద్దరికి (తాటి, కొండబాల) మినహాయిస్తే మిగతావన్నీ ఉద్యమంలో పాల్గొన్న వారికే కేటాయించామని తెలిపారు. ఈటర్మ్‌లో పదవులు ఆశించవద్దని టీడీపీని వీడి తనతో వచ్చిన వారందరికీ ముందుగానే చెప్పానని, ఆవిధంగానే వ్యవహరిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గాల పరిధిలో పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులైన మార్కెట్ కమిటీలు, గ్రంథాలయాల సంస్థలు, వాటిల్లోని డైరెక్టర్‌ల నియామకాల్లో అంతా స్థానిక ఎమ్మెల్యేలు సూచించిన వారినే భర్తీ చేస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ నిర్ణయం మేరకే ఎమ్మెల్యేలకు పూర్తి అధికారాలు ఇవ్వటం జరిగిందన్నారు. ఇకనుంచి నామినేటెడ్ పోస్టులైనా, పార్టీ పదవులైనా ఉద్యమకారులకే మొదటి ప్రాధాన్యత ఇచ్చేలా పేర్లు పంపించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలపై ఉందన్నారు.

### ప్రజలందరినీ కన్నబిడ్డల్లా భావిస్తున్న సీఎం కేసీఆర్..

తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరినీ సీఎం కేసీఆర్ తన కన్నబిడ్డల్లా భావిస్తున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పార్టీకి ఎలాంటి నష్టం వాటిల్లకూడదన్నదే తమ అభిమతమని వ్యాఖ్యానించారు. మిషన్ భగీరథ ట్రయల్‌రన్ సక్సెస్ అయ్యిందని, త్వరలోనే ఇంటింటికీ మంచి నీటిని అందిస్తామన్నారు. ఇండ్ల నిర్మాణంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం అబాసుపాలయ్యిందని, తమ ప్రభుత్వం చేపట్టిన డబుల్‌బెడ్‌రూం పథకం అర్హులకే దక్కాలనే ఉద్దేశ్యంతోనే లాటరీ ప్రక్రియకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా ప్రజలతో శభాష్ అనిపించుకుంటున్నామని, భవిష్యత్‌లో తలెత్తుకుని తిరిగే విధంగా తమ పనితీరు ఉంటుందన్నారు. నగరంలో నిర్మించిన పార్టీ నూతన కార్యాలయానికి టీఆర్ఎస్ శ్రేణులంతా రాకపోకలు సాగిస్తుంటే దేవాలయంలా విరాజిల్లాలని మంత్రి తుమ్మల ఆకాంక్షించారు.



మంత్రి తుమ్మలను సన్మానిస్తున్న ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు..



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల పక్కన ఎమ్మెల్యేలు అజయ్‌కుమార్, జలగం వెంకటరావు, మదన్‌లాల్, ఎమ్మెల్సీలు పల్లా, బాలసాని, ఐడీసీ చైర్మన్ బేగ్, జడ్పీ అధ్యక్షురాలు కవిత తదితరులు...

### దేశంలోనే దమ్మున్న నాయకుడు కేసీఆర్ : ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బాలసాని

స్వరాష్ట్ర సాధన ఉద్యమ కాలంలో ఉద్యమకారుల ఇండ్లే పార్టీ కార్యాలయాలుగా మారాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ తర్వాత ఖమ్మం జిల్లాలోనే టీఆర్ఎస్ పార్టీ స్వంతంగా జిల్లా కార్యాలయం ఏర్పాటు చేసుకోవటం అభినందనీయమన్నారు. ప్రస్తుత 2018 పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎంతో ముఖ్యమైనదని, అందరినీ ఎంతో మంచిగా చూసుకుంటామన్నారు. ఈ ఏడాది రైతాంగానికి కూడా ఎంతో అనుకూలమైనదని, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో వ్యవసాయానికి 24 గంటల విద్యుత్, రెండు పంటలకు కలిపి ఎకరాకు రూ. 8వేలు ఆర్థిక సహాయం చేస్తున్నామని చెప్పారు. అన్నివర్గాల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళుతున్న సీఎం కేసీఆర్ దేశంలోనే దమ్మున్న నాయకుడు అన్నారు. ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లటం, పార్టీ నాయకులు, కార్యకర్తల కష్ట,సుఖాలను తెలుసుకునేందుకు టీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం ఎంతగానో ఉపకరిస్తుందని స్పష్టంచేశారు.

### పార్టీ బలోపేతానికి ఉపకరిస్తుంది : ఎమ్మెల్యే అజయ్‌కుమార్

నగరంలో టీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయాన్ని నిర్మించుకోవటం గర్వంగా ఉందని ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు గూడు అవసరమనే ఉద్దేశ్యంతో నిర్మించిన ఆఫీస్ టీఆర్ఎస్ కార్యకలాపాల విస్తరణకు ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధితోపాటు పార్టీ నిర్మాణం ఎంతో ముఖ్యమన్నారు. కార్యకర్తలు ఉన్న పార్టీకి అధికారంతో పనిలేదని, అందరం కలిసి క్షేత్రస్థాయిలో టీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషిచేద్దామన్నారు.



నగరంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు అజయ్‌కుమార్, జలగం వెంకటరావు, తాటి వెంకటేశ్వర్లు, మదన్‌లాల్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బాలసాని లక్ష్మీనారాయణ, తక్కెళ్లపల్లి రావీందర్‌రావు, నూకల నరేష్‌రెడ్డి, పార్టీ పరిశీలకుడు తెల్లం వెంకట్రావ్, ఐడీసీ చైర్మన్ బుడాన్ బేగ్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, జడ్పీ చైర్‌పర్సన్ కవిత, విత్తనాభివృద్ధి సంస్థ కొండబాల కోటేశ్వరరావు, గ్రంథాలయ చైర్మన్ దిండిగాల రాజేందర్, నగర మేయర్ పాపాలాల్



ముచ్చటించుకుంటున్న ఎమ్మెల్యేలు జలగం, అజయ్‌కుమార్, మంత్రి తుమ్మల..

### త్వరలోనే భద్రాద్రి జిల్లాలో కూడా : ఎమ్మెల్యే, జలగం వెంకటరావు

ఖమ్మంలో నిర్మించిన నూతన కార్యాలయం టీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి వేధికగా మారాలని ఎమ్మెల్యే జలగం వెంకటరావు ఆకాంక్షించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కూడా పార్టీ కార్యాలయం నిర్మాణం కోసం స్థల సేకరణ చేశామని, ఆరు నెలల్లో పనులు ప్రారంభిస్తామన్నారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ తరుపున తాను ఒక్కడినే గెలిచానని, ప్రస్తుతం ఉభయ జిల్లాల్లో పార్టీ బలీయమైన శక్తిగా ఎదిగిందన్నారు. ఆనాడు దివంగత నాయకుడు జలగం వెంగళరావు ఖమ్మం జిల్లాను సాధించిన విధంగానే, నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను ప్రసాధించి పెట్టారని వ్యాఖ్యానించారు. 2019 సార్వత్రిక పోరులో కొత్తగూడెం జిల్లా పరిధిలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలను గెలిపించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తామన్నారు.

### ప్రభుత్వ పథకాల్లో పార్టీకి ప్రాతినిధ్యం కల్పించాలి : ఎమ్మెల్యేలు తాటి, మదన్‌లాల్

సీఎం కేసీఆర్ సహకారంతో ఉభయ జిల్లాల అభివృద్ధిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముద్ర స్పష్టంగా కనిపిస్తున్నదని ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు కొంత అసహనంతో ఉన్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో టీఆర్ఎస్ పార్టీకి ప్రాతినిధ్యం ఉండేలా అధిష్టానం నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్ మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత రాష్ట్రంలో రైతాంగానికి ఎంతో మేలు చేసేవిధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్పగా ఆలోచనలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతిపక్షాలకు చెంప పెట్టుగా పాలన చేస్తున్న మహానాయకుడు సీఎం కేసీఆర్ అని కీర్తించారు.

### ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లే వేదిక : బేగ్, పిడమర్తి, కొండబాల..

మహేశ్వరి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
వెంకటదుర్గా - అశ్వారావుపేట్
లక్ష్మి శ్రీనివాస - మధిర
సత్యభాస్కర్ - మణుగూరు

**కరీంనగర్ జిల్లా**
మమత - కరీంనగర్
శ్రీరామ - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ - సిరిసిల్ల
సాయికృష్ణ - మెట్‌పల్లి
నటరాజ్ - హుజురాబాద్
అన్నపూర్ణ - జమ్మికుంట
సంగీత - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర - కోరుట్ల

**నిజామాబాద్ జిల్లా**
నటరాజ్ - నిజామాబాద్
దర్శన్ - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్

**మహబూబ్‌నగర్ జిల్లా**
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
రామ - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
శ్రీ రమణ - నాగర్‌కర్నూల్
సత్యలక్ష్మి - అచ్చంపేట్
మనోహర్ - నారాయణపేట్
భువనేశ్వరి - ఐజా

**నల్గొండ జిల్లా**
తిరుమల- నల్గొండ
శ్రీనివాస- మిర్యాలగూడ
శ్రీనివాస- కోదాడ
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - దేవరకొండ
నవ్య - సూర్యాపేట్
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
అంజిరెడ్డి - చౌటుప్పల్

**ఆదిలాబాద్ జిల్లా**
నటరాజ్ 70 - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - నిర్మల్

**మెదక్ జిల్లా**
గంగినేని - మెదక్
సాగర్ డీలక్స్ - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట
సితార - సంగారెడ్డి
యాదగిరి - గజ్వేల్

**రంగారెడ్డి జిల్లా**
శాంతామహల్ -తాండూర్ Fully Renovated 2K Digital Projection
శైలజా -వికారాబాద్
సాయికృష్ణ - పరిగి
లక్ష్మి - శంకర్‌పల్లి

**రాయచూరు జిల్లా**
పూర్ణిమ - రాయచూర్
శరణబసవేశ్వర-సింధనూర్
మల్లిఖార్జున - మాన్వి
పద్మావతి - కర్టగి

స్వప్న కాంప్లెక్స్ -కాటేదాన్ 11.15, 6.00, 9.00PM
రాఘవేంద్ర -మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
సంతోష్ - అబిడ్స్ 11.30, 2.30, 6.00, 9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.30, 2.30, 6.00, 9.00
నర్తకి - అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీదేవి- చిలకలగూడ 11.15, 2.15, 6.15, 9.15
నాగేంద్ర- కర్మన్‌ఘాట్ 2.00, 3.00, 7.00, 10.00
అంబ - మెహదీపట్నం 11.30, 2.30, 6.30, 9.30
మెట్రో - బహదూర్‌పురా 11.30, 2.30, 6.30, 9.30
జ్యోతి - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00
రంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
SVC మహాలక్ష్మి- కొత్తపేట 11.00, 2.00, 6.00, 9.00
శ్రీకృష్ణ- అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
సాయిపూజ- సూరారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
సెలెక్ట్- మచ్చబొల్లారం 12.00, 3.00, 7.00, 10.00

మరియు మీ అభిమాన థియేటర్లలో... GLOBAL CINEMAS LLP

(Dwaraka) https://t.me/telugudailynews

# టీజీవో భవన్‌లో నూతన సంవత్సర వేడుకలు

**మయూరిసెంటర్ :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం నగరంలోని టీజీవో ఆధ్వర్యంలో నూతన సంతవ్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్‌ను, జడ్పీ చైర్‌పర్సన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్కే ఖాజామియా, కార్యదర్శి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు రమేష్, కోశాధికారి ప్రసాద్, పురుషోత్తంరావు, సత్యనారాయణ, నవాబ్‌పాషా, మధుసూదన్‌రాజు, వెంకటేశ్వర్లు, మోహన్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.





కలెక్టర్ లోకేష్‌కుమార్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఇంటిలిజెన్స్ ఏఎస్పీ బాలకిషన్, అడిషనల్ డీసీపీ కొల్లు సురేష్‌కుమార్, కేఎంసీ కమిషనర్ సందీప్‌కుమార్ ఝా

# తెగ తాగేశారు...!

## జిల్లాలో రూ. 5 కోట్ల మద్యం విక్రయాలు

**ఖమ్మం క్రైం, జనవరి 1:** నూతన సంవత్సర స్వాగత వేడుకల్లో జిల్లాలో మద్యం విక్రయాలు జోరందుకున్నాయి. జిల్లావ్యాప్తంగా సుమారు రూ. 5 కోట్ల మేర మద్యం విక్రయాలు జరిగినట్లు సమాచారం. మద్యం సరఫరా చేసే డిపో నుంచి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లావ్యాప్తంగా 12,670 కేసుల మద్యం, 2,862 కేసుల బీర్లను వ్యాపారులు దిగుమతి చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.5 కోట్ల ఉంటున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యానికి రేట్ల పెంచడంతో తెలంగాణ ఎక్సైజ్ శాఖకు మంచి ఆదాయం సమకూరినట్లైంది. ఆదివారం రాత్రి బార్ షాపుల ఎదుట మద్యంప్రియులు బారులు తీరి మద్యం కొనుగోలు చేశారు. రాత్రి వేళలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న మందుబాబులపై పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంతో మద్యం ప్రియులు, యువత తాగి రోడ్లపై తిరగకుండా వారివారి ఇళ్లకు చేరుకున్నారు.

## చర్చిలో చేతిపంపు ప్రారంభించిన తుంబూరి

**మయూరిసెంటర్, జనవరి1 :** ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిధుల నుంచి చర్చి ఆవరణలో చేతి పంపును ఏర్పాటు చేయగా ఆ చేతి పంపును ఎంపీ క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇక నుంచి ప్రతి చర్చిలో చేతిపంపు ఎంపీ నిధుల నుంచి ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాస్టర్లు, విశ్వాసులు ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుంబూరు దయాకర్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొమ్మెర రామ్మూర్తి, జాతీయ ఉపాధి హామీ మండలి సభ్యుడు కొరిపల్లి శ్రీనివాస్, నారపోగు వెంకటేశ్వర్లు, వడ్డెబోయిన శ్రీనివాస్, కార్పొరేటర్ నీలం జయమ్మ, కృష్ణ, విద్యాసాగర్, వెంకన్న, నర్సింహారావు, సంఘస్తులు వెంకటేశ్వర్లు, ఏసు, నాగమణి, స్వర్ణ, ముత్తయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



చేతి పంపు ప్రారంభిస్తున్న తుంబూరి దయాకర్‌రెడ్డి



నూతన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేస్తున్న చిన్నారులు

## శ్రీనివాసపురంలో మాజీ మంత్రి జలగం పర్యటన

**పెనుబల్లి, జనవరి 1 :** మండలపరిధిలోని లంకపల్లి శివారు శ్రీనివాసపురంలో మాజీ మంత్రి జలగం ప్రసాదరావు సోమవారం పర్యటించారు. జలగం వస్తున్నారని తెలియడంతో గ్రామానికి చెందిన అభిమానులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామస్తులు పలు సమస్యలపై ఆయనకు విన్నవించారు. ఈ పర్యటనలో ఆయన వెంట సీనియర్ నాయకులు సోమరాజు సీతారామారావు, దొంతు మాధవ, రాజు, రాజాలు, హైమాలు తదితరులు పాల్గొన్నారు.



## సోనోవిజన్ లక్కీడ్రా ప్రారంభించిన ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్



**ఖమ్మం క్రైం :** నూతన సంవత్సర సందర్భంగా సోనోవిజన్ ఎలక్ట్రానిక్ షాపులో లక్కీ డ్రాను నిర్వహించారు. ఈ లక్కీ డ్రాను ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభించి విజేతను ప్రకటించారు. నగరంలోని కస్బాబజార్ సోనోవిజన్ షాపులో గత కొన్ని రోజులుగా ఎలక్ట్రానిక్ పరికరాలు కొనుగోలు చేసిన వినియోగదారులకు కూపన్లు అందజేశారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని సోమవారం రాత్రి లక్కీ డ్రా తీయగా మొదటి బహుమతిగా మారుతి ఆల్టో 800 కారు టీ నాగేశ్వరరావు గెలుపొందారు. లక్కీ డ్రా గెలుపొందిన వినియోగదారునికి ఎమ్మెల్యే అజయ్‌కుమార్ ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో కొత్త సీతారాం, సోనోవిజన్ బ్రాంచ్ మేనేజర్లు నాగరాజు, రవి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



లక్కీడ్రాతీసి విజేతకు ఫోన్ ద్వారా సమాచారం అందజేస్తున్న ఎమ్మెల్యే అజయ్‌కుమార్


# పేదవారికి చేసే సహాయమే గొప్పది..

**సత్తుపల్లి, నమస్తే తెలంగాణ, జనవరి 1 :** పేదవారికి చేసే సహాయమే గొప్పదని దిశ జిల్లా కమిటీ సభ్యుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం మండలపరిధిలోని రేజర్ల గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా క్రీస్తు సంఘం చర్చిలో పేదలకు, వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రైస్తవులకు సేవ చేయడానికి తానెప్పుడూ ముందుంటానని, ఆరోగ్య విషయంలో వారి నుంచి ఏమీ ఆశించకుండా ఉచితం వైద్యసేవలు అందిస్తానన్నారు. ఈ సందర్భంగా పేదవారు ఆశా హాస్పిటల్ నుంచి ఉచితంగా 100 మందికి హెల్త్‌కార్డులను అందించారు. అనంతరం 400 మంది పేదలు, వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బోధకులు బ్రదర్ సీహెచ్. ప్రభాకర్, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.



పేదలకు, వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న మట్టా దయానంద్ విజయ్‌కుమార్


SUPER HIT...నేడే చూడండి




శ్రీ మయూరి 70ఎంఎం- ఎ/సి, ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15 | శివపార్వతి 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.00, 2.30, 6.00, 9.30 | సత్యం 70ఎంఎం - అమీర్‌పేట్ 11.30, 2.30, 6.30, 9.30

| | | | |
|---|---|---|---|
| జిపిఆర్-కూకట్‌పల్లి 4.20, 10.30 PM | బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.15 AM, 4.50PM | సినీప్లానెట్ - కొంపల్లి 10.40, 1.35, 7.30PM | టివోలి - సికింద్రాబాద్ 10.45AM, 4.30PM |
| సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.35, 1.35, 4.35 7.35, 10.35 | తాల్లూరి -ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.15, 6.15, 9.15PM | షా కాంప్లెక్స్ -హెచ్.ఎమ్.టి చింతల్ 2.30 | విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00AM, 4.30PM |
| M CUBE - అత్తాపూర్ 10.40AM,1.30PM, 4.35PM | పివిఆర్ ఇనార్బిట్‌మాల్-మాదాపూర్ 11.00AM, 7.45PM | మంజీరామాల్-కూకట్‌పల్లి 1.20, 7.35 | మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.30AM, 8.00PM |
| | | CCPL-మల్కాజ్‌గిరి 1.20, 7.35 | |
| ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 11.00, 5.00, 11.00 PM | పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 11.20, 4.20, 10.40PM | మంత్రామాల్ -అత్తాపూర్4.40, 10.05 | శ్రీదేవి మాల్ - హన్మకొండ 10.20, 1.25, 7.20PM |
| పివిఆర్ - బంజారాహిల్స్1.00 | ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.15AM, 7.50 PM | సినీటౌన్ - మియాపూర్ 11.00, 2.30, 6.00PM | ఉషాప్రసాద్ - నిజామాబాద్ 10.40AM, 4.30PM |
| పివిఆర్ -పంజాగుట్ట 1.30PM, 7.20PM | ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.15AM, 4.05 PM | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 6.15 | ఎస్2 సినిమాస్- వరంగల్ |
| బిగ్ సినిమాస్ -శామీర్‌పేట్ 4.30 | | రాధిక- కాప్రా 10.30AM, 7.25PM | ప్రతిమా - కరీంనగర్ |

| | | |
|---|---|---|
| శ్రీరమణ కాంప్లెక్స్- అంబర్‌పేట్ 11.15AM, 2.15PM | అంజలి 70ఎంఎం- అబిడ్స్ 11.00, 2.00, 6.00, 9.00 | కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00 |
| రాఘవేంద్ర కాంప్లెక్స్- దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15 | విష్ణు 70ఎంఎం- వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15 | శ్రీనివాస 70ఎంఎం- ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15 |
| సంతోష్ 70ఎంఎం- అబిడ్స్ 11.00, 2.00, 6.00, 9.00 | సూపర్ - బాలాపూర్ 11.00AM, 2.00PM | శ్రీదేవి 70ఎంఎం- చిలకలగూడ 11.15, 2.15, 6.15, 9.15 |
| స్వప్న కాంప్లెక్స్- కాటేదాన్ 6.00 PM | శ్రీదేవి 70ఎంఎం- ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | సాయిపూజ 70ఎంఎం- సూరారం 11.00, 2.00, 6.00, 9.00 |
| కుమార్- కాచిగూడ 11.00, 2.00, 6.00, 9.00 | అంబ 70ఎంఎం- మెహదీపట్నం 11.30, 2.30, 6.30, 9.30 | మెట్రో 70ఎంఎం- బహదుర్‌పుర 11.30, 2.30, 6.00, 9.00 |
| లక్ష్మీ 70ఎంఎం- శంషాబాద్ 11.30, 2.30, 6.15, 9.15 | యాదగిరి - సంతోష్‌నగర్ 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీప్రేమ 70ఎంఎం- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00 |

| | | | |
|---|---|---|---|
| లక్ష్మణ్- వరంగల్ | సత్యభాస్కర-మణుగూరు | మహేశ్వరి-నారాయణపేట్ | భారతీయ-వర్ధన్నపేట్ |
| కిన్నెరసాని- ఖమ్మం | బాలాజీ-దమ్మాపేట్ | శ్రీదేవి-కొత్తకోట | వెంకటేశ్వర-తొర్రూర్ |
| వెంకటసాయి- కరీంనగర్ | నరసింహ్మా-ఎన్మూర్ | సత్యసాయి-కొల్లాపూర్ | మెహర్‌రంగ-పసర |
| అశోక- నిజామాబాద్ | సాగర్ డీలక్స్-మెదక్ | వెంకటేశ్వర-అమన్‌గల్ | ఎస్.ఎన్.టి.-రాయ్‌చూర్ |
| బాలాజీ- మహబూబ్‌నగర్ | బాలాజీ-సిద్దిపేట | శ్రీమాధవ్-ఐజా | సత్యనారాయణ-చండూర్ |
| వెంకటేశ్వర- నల్గొండ | అనురాగ్-జహీరాబాద్ | రాఘవేంద్ర-మక్తల్ | సాయికృష్ణ-మెట్‌పల్లి |
| వెంకటేశ్వర - బాన్సువాడ | సంతోష్-రామాయంట్ | సాయికృష్ణ-కోదాడ | సాయిబాబ-హుజూర్‌నగర్ |
| మయూరి - మంచిర్యాల | పరమేశ్వరి-షాద్‌నగర్ | అలంకార్-సూర్యాపేట | శ్రీనివాస-మహబూబాబాద్ |
| నటరాజ్ -జగిత్యాల | రంగ-వనపర్తి | రాఘవ-మిర్యాలగూడ | కాకతీయ-పరకాల |
| శాంభవి-కాజీపేట | నవరంగ్-గద్వాల్ | లక్ష్మీశ్రీనివాస-మధిర | మణికంఠ-చేవెళ్ళ |
| లక్ష్మి - సిరిసిల్ల | రామకృష్ణ-నాగర్‌కర్నూల్ | రామకృష్ణ-నకిరేకల్ | శ్రీనివాస-నర్సాపూర్ |
| హరిహర - జమ్మికుంట | రాఘవేంద్ర-జడ్చర్ల | శ్రీనివాస-తాండూర్ | నట్‌రాజ్-సంగారెడ్డి |
| విశ్వరూప - కొత్తగూడెం | అశోక-కల్వకుర్తి | భవాని-పరిగి | వెంకటేశ్వర-నారాయణఖేడ్ |
| శాంతి- పాల్వంచ | వెంకట్రామ-అశ్వరావుపేట | కృష్ణ కళామందిర్-జనగాం | అమర్-గంగావతి |
| గోపాలకృష్ణ-భద్రాచలం | లక్ష్మీ-అచ్చంపేట్ | రామ్‌రాజ్ కళామందిర్-నర్సంపేట్ | వెంకటేశ్వర-మరిపెడ |
| లలిత-ఇల్లందు | | శ్రీనివాస-మహబూబాబాద్ | శ్రీనివాస-కడ్తాల్ |
| | | ఆనంద్-భూపాలపల్లి | |
| | | అన్నపూర్ణ-చెల్పూర్ | |

మరియు మీ అభిమాన థియేటర్లలలో.... ASIAN ENTERPRISES

# ప్రజాప్రతినిధులకు పలువురి శుభాకాంక్షలు

**మయూరిసెంటర్, జనవరి1 :** నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఖమ్మంలో ఘనంగా జరిగాయి. రాష్ట్ర రోడ్లు, భవనాలు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్‌లకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు, టీఆర్‌ఎస్ నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే అజయ్‌కుమార్‌లు మాట్లాడుతూ..ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. బంగారు తెలంగాణ సాధన దిశగా సీఎం కేసీఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారని, ఆ దిశగా అధికారులు కూడా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు సూచించారు. ఈ మేరకు మంత్రి తుమ్మల నివాసంలో, ఎమ్మెల్యే అజయ్‌కుమార్ క్యాంపు కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు, ఉద్యోగులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.


మంత్రి తుమ్మలకు శుభాకాంక్షలు తెలుపుతున్న కలెక్టర్ లోకేష్‌కుమార్, సీపీ తఫ్సీర్ ఇక్బాల్


మంత్రి తుమ్మలకు శుభాకాంక్షలు తెలుపుతున్న అడిషనల్ డీసీపీ, ఏసీపీ, పోలీసులు


ఎమ్మెల్యే అజయ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నగర ఏసీపీ, రూరల్ ఏసీపీ, పోలీసులు


ఎమ్మెల్సీ బాలసానికి శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్‌ఎస్ నాయకుడు కృష్ణచైతన్య


మంత్రి తుమ్మలకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైరా ఎమ్మెల్యే మదన్‌లాల్


ఎమ్మెల్యే అజయ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డీఈఓ వాసంతి


మంత్రి తుమ్మలకు శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్‌ఎస్ నాయకులు


మంత్రి తుమ్మలకు శుభాకాంక్షలు తెలుపుతున్న అశ్వారావుపేట ఎమ్మెల్యే తాటి


మంత్రి తుమ్మలకు శుభాకాంక్షలు తెలుపుతున్న కలెక్టర్, సీపీ, డీసీపీ తదితరులు


ఎమ్మెల్యే అజయ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న టీఎన్‌జీవోస్ నాయకులు

# పీఆర్‌టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ..

**ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి1 :** ప్రోగ్రెసివ్ రికగ్నయిజ్డ్ టీచర్స్ యూనియన్(పీఆర్‌టీయూ) ఖమ్మం జిల్లా శాఖ రాష్ట్ర క్యాలెండర్, డైరీలను రాష్ట్ర రహదారులు, భవనాలు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. నూతన సంవత్సరంలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు శుభాలు చేకూరాలని ఆకాక్షించారు. ఖమ్మం శాసనసభ్యుడు పువ్వాడ అజయ్‌కుమార్ టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కేవీఎస్ చలపతిరావు, అసోసియేట్ అధ్యక్షుడు మోత్కూరి మధు, నాయకులు కే సైదయ్య, వై వెంకటేశ్వర్లు, రత్నకుమార్, సాంబశివరావు, రామ్మోహన్, పీ వెంకటేశ్వర్లు, సర్వర్ మియా, పాపారావు, వెంకటరెడ్డి, ఆర్ శ్రీనివాసరావు, సోమ్లా, వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.


డైరీ ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

# యూటీఎఫ్ డైరీ ఆవిష్కరించిన కలెక్టర్

**ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి1 :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్) రూపొందించిన నూతన సంవత్సర డైరీని జిల్లా కలెక్టర్ లోకేష్‌కుమార్ ఆవిష్కరించారు. విద్యాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవీ నాగమల్లేశ్వరరావు, ఎన్ వీరబాబు, నాయకులు వెంకన్న, రంజాన్, సర్వర్‌బాబు పాల్గొన్నారు.


యూటీఎఫ్ డైరీ ఆవిష్కరిస్తున్న కలెక్టర్

## టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ..

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీ మనోహర్‌రాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ విజయ్, రాష్ట్ర కౌన్సిలర్స్ పీ నాగిరెడ్డి, కే నర్సింహారావు, రవికుమార్, రామారావు, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

# ఉల్లాసంగా.. ఉత్సాహంగా.. న్యూఇయర్ వేడుకలు






ముదిగొండ: కేక్ కట్ చేస్తున్న షేక్ యాకూబ్, అయ్యప్ప స్వాములకు అన్నదానం చేస్తున్న దృశ్యం. తిరుమలాయపాలెం: సంబురాలు చేసుకుంటున్న టీఆర్ఎస్ నేతలు, పిండిప్రోలులో ఇంటి ఎదుట ముగ్గులు వేస్తున్న మహిళ

**కూసుమంచి, నమస్తే తెలంగాణ/తిరుమలాయపాలెం/ ముదిగొండ/నేలకొండపల్లి/ఖమ్మం రూరల్, జనవరి 1:** మండలంలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి నుంచి ప్రారంభమైన వేడుకలు సోమవారం సాయంత్రం వరకు కొనసాగాయి. కొత్త ఉత్సహంతో పాత సంవత్సరానికి వీడ్కోలు చెప్పి నూతన ఏడాదికి స్వాగతం పలికారు. చిన్న, పెద్ద, కుల,మత బేధాలకు తావులేకుండా, మిత్రులు..స్నేహితులు, వృద్ధులు, కుటుంబ సభ్యులు అందరు కలిసి 'న్యూయర్ ఉత్సవాలను ఉల్లాసంగా...ఉత్సహాంగా జరుపుకున్నారు. యువతులు, మహిళలు ఇంటి ముందు ముగ్గులు వేస్తు నూతన కళను తీసుకోచ్చారు.

**పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో**

నూతన సంవత్సరం వేడుకలను కూసుమంచి పోలీసు లు ఘనంగా నిర్వహించారు. ఎస్ఐ రఘు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రవూఫ్, చీమా, పోలీస్ సిబ్బంది బాబూరావు, రాఘవ, శివ, వెంకట్రా వ్, హనుమంతురావు, నాగేశ్వరరావు,చిరంజీవి, హుస్మాన్, శ్రీను, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**కళ కళ లాడిన దేవాలయాలు**

నూతన ఏడాదిని పురష్కరించుకుని భక్తులు, ప్రజలందరు భక్తి పరవశంలో మునిగితేలారు. ఏడాది మొదటి రోజు ప్రారంభంకావడంతో భక్తులు దేవాలయాల్లో పూజలు చేశా రు. దీంతో మండలంలోని ప్రసిద్ధి గాంచిన దేవాలయాలు, గ్రామాల్లో ఉన్న దేవాలయాలు భక్తులతో కళకళలాడాయి.




ఖమ్మం రూరల్: మంత్రి తుమ్మలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న బెల్లం వేణు, కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ రామ్మూర్తినాయక్

**చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు**

నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం మండలంలోని క్రైస్తవ సోదరులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశా రు. సీయోను మందిరం(చర్చి)లో పాస్టర్ సామేల్ పిన్ని ఆ ధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కూసుమంచిలోని వివిధ సంఘాలకు చెందిన చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వందలాది మంది క్రైస్తవ భక్తులు ప్రార్థనలో పాల్గొ ని కెక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

**తిరుమలాయపాలెం మండలంలో...**

తిరుమలాయపాలెం: మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు సోమవారం నూతన సంవత్సర వేడకలను ఘనం గా జరుపుకున్నారు. తెల్లవారు జామునే మహిళలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఇళ్ల ఎదుట రంగురంగుల ముగ్గులు వేశారు. కేక్‌కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. దేవాలయాల్లో పూజలు చేశారు. టీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడకను నిర్వహించారు. కేక్‌కట్ చేసి స్వీట్లు పం చుకున్నారు. అనంతరం ఖమ్మంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావును కలిసి న్యూఇయర్ శుంభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు రామసహాయం నరేష్‌రెడ్డి, మం డల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు బోడ మంగీలాల్, కొండబాల వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొప్పుల అశోక్, నాయకులు వనవాసం నర్సింహారెడ్డి, బానోత్ భి క్షం, మద్దిని వెంకయ్య, పడకంటి సోమయ్య పాల్గొన్నారు.

**ముదిగొండ మండలంలో...**

**ముదిగొండ:** నూతన సంవత్సర వేడుకలు మండలంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, 2018 నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. యువకులు అర్ధరాత్రి ఆనందంతో కేకులు కట్‌చేసి, స్వీట్లు పంచుకున్నారు. చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు జరిపి స్వీట్లు పంచుకున్నారు. కోదండ రామాపురంలో నూతన సంవత్సరం సందర్భంగా అయ్యప్ప దీక్షాపరులకు వాడపల్లి సునీల్ అన్నదానం చేసారు. వనంవారికృష్ణాపురం చర్చిలో టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు షేక్ యాకూబ్ కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేసారు. తమ ఇళ్లముందు లోగిళ్లలో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రంగులతో ముగ్గులు వేసారు.

**నేలకొండపల్లి మండలంలో...**

**నేలకొండపల్లి:** నూతన సంవత్సర వేడుకలను యూత్ ఆధ్వర్యంలో యువకులు ఆనందంగా జరుపుకున్నారు. ఎస్సై లవణ్‌కుమార్ చేత కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో జెర్రిపోతుల అం జని, లక్కం శ్యాం, అనంతు ప్రసన్న, గొలుసు పవన్, కైలాసపు గోపి, కంచం సతీష్, తాతా అఖిల్, సాయి నవీన్, హరి తేజా, సాయి, వినోద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

**ఖమ్మం రూరల్ మండలంలో...**

**ఖమ్మం రూరల్:** నూతన సంవత్సర ఆహ్వాన వేడుకలను ఆదివారం రాత్రి మండల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా నిర్వహించారు. కేక్‌లు కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. శ్రీసిటి లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సంబురాల వేడుకల్లో చైర్మన్ గరికపాటి వెంకట్రావ్, సీఈవో విజయ్‌లు పాల్గొన్నారు. శ్రీ వంశిక్రిష్ణ ఫంక్షన్‌హల్‌లో కార్పొరేటర్ ధరావత్ రామ్మూర్తినాయక్ కేక్ కట్ చేసి సంబురాలు జరిపారు. నూతన సంవత్సరం ప్రజలు అందరు సుఖశాంతులతో జీవించాలని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో నాయకులు పంతులు, సూదగాని ఉపేందర్, ఆశోక్, ప్రభాకర్, రమేష్, హుస్సేన్, హస్సేన్, శ్రీనునాయక్, వీరభద్రం ఉన్నారు.

**మంత్రి తుమ్మలను బెల్లం వేణు**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సోమవారం పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు పుష్పగుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో మరిన్ని విజయాలు సాధించాలని, తుమ్మల నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతమయ్యేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు కొప్పుల అంజనేయులు, సతీష్, శ్రీను ఉన్నారు.








నేలకొండపల్లి: ఎస్సైకు కేక్‌ను తినిపిస్తున్న యువకులు, కూసుమంచి: కేక్ కట్ చేస్తున్న ఎస్సై రఘు, గ్లోబల్‌స్కూల్‌లో కేక్ కట్ చేస్తున్న దృశ్యం, జీళ్ళచెరువులో కేక్ కట్ చేస్తున్న యువకులు, ఇంటి ఎదుట ముగ్గులు వేస్తున్న మహిళ

## కేజీబీవీలో మెరుగైన వసతుల కల్పన

**తిరుమలాయపాలెం:** కేజీబీవీలలో మెరుగైన వసతులను ప్రభుత్వం కల్పిస్తున్నట్లు ఎంఈవో ఇటికాల సత్యనారాయణ తెలిపారు. తిరుమలాయపాలెం కస్తూర్బా బాలికల పాఠశాల్లో సోమవారం మినరల్ వాటర్ ప్లాంట్, నూతన మెనూను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధించే లక్ష్యంతో ప్రభుత్వం విద్యార్థులకు కావల్సిన మౌలిక వసతులను కలిస్తున్నామన్నారు. కస్తూర్బాలో ఉత్తమమైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పోలెబోయిన సుజాత, కస్తూర్బా ఎస్‌వో కే.రమాకుమారి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంఈవో

## హోమియో వైద్యశాలకు పుస్తకాల వితరణ

**నేలకొండపల్లి:** స్థానిక ప్రభుత్వ హోమియో వైద్యశాలలో మందులు రాసేందుకు పుస్తకాలను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరక్టర్ గెల్లా జగన్‌మోహన్‌రావు సోమవారం వితరణగా అందజేశారు. ఆయన 66వ పుట్టిన రోజు సందర్భంగా 2 వేల పుస్తకాలను అందించినట్లు తెలిపారు. డాక్టర్ వెంకటరామరావు, కొత్తా రమేష్, దేవరశెట్టి లక్ష్మణ్‌రావు, అర్వపల్లి రామారావు, ఈగ అనిల్, బొనగిరి యుగంధర్ పాల్గొన్నారు.

## జక్కేపల్లి ఎంపీటీసీకి కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్

**కూసుమంచి, నమస్తే తెలంగాణ:** జక్కేపల్లి ఎంపీటీసీ ఉప ఎన్నికకు గాను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మండలంలోని గంగబండతండాకు చెందిన బోడా ఉపేంద్రమ్మ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ధన్‌రాజ్‌కు నామినేషన్ పత్రాన్ని అందజేసారు. కాంగ్రెస్ యూత్ జిల్లా అధ్యక్షుడు చరణ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శరత్‌గౌడ్, మట్టె గురవయ్య, నాయకులు తుపాకుల వెంకన్న, కొరివి వెంకటరత్నం, బాఆబు, నాగేశ్వరరావు, వీరభద్రం, బానోతు రవి హాజరయ్యారు.

## ఆర్యవైశ్య ఐక్యతకు కృషి చేయాలి

**నేలకొండపల్లి:** వాసవిక్లబ్ ద్వారా అనేక సంఘ సేవా కార్యక్రమాలు చేపడుతూ సంస్థ ఖ్యాతిని ఇనుమడింపజేసి, ఆర్యవైశ్య ఐక్యతకు కృషి చేయాలని వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు తాడిపత్తి వెంకట్రావ్ తెలిపారు. నేలకొండపల్లిలోని వాసవీ భవన్‌లో సోమవారం వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి, వాసవిక్లబ్ వనిత భక్త రామదాసు, వాసవిక్లబ్ వనిత కనకదుర్గా నూతన కార్యవర్గాల ప్రమాణస్వీకారం చేసారు. ఈసందర్భంగా 75 మంది కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో జిల్లా గవర్నర్ చిదిరాల లింగయ్య, కార్యదర్శి కొదుమురి జగన్నాధం, కోశాధికారి రేగూరి హనుమంతరావు, కొత్తా జనార్ధన్‌రావు, సర్పంచ్ వంగవేటి నాగేశ్వరరావు, మాడిశెట్టి మదన్‌మోహన్, గంగిశెట్టి జగదీష్, గెల్లా జగన్‌మోహన్‌రావు, కడవెంటి శ్రీనివాసరావు, డిప్యూటీ చైర్మన్ రేగూరి వాసవి, దోసపాటి శేఖర్, ఈగ అనిల్‌కుమార్, తెల్లాకుల అశోక్, కొత్తా రాణి, అత్తులూరి నాగలక్ష్మీ, కనుమర్లపూడి సంధ్య, కనుమర్లపూడి పుష్పలత, పోలశెట్టి శ్రీదేవి, కనుమర్లపూడి సుమలత పాల్గొన్నారు.

## 24గంటల కరెంటు రైతులకు వరం

**ఖమ్మం రూరల్/ముదిగొండ, జనవరి 1:** తెలంగాణ ప్రభుత్వం నేటి నుంచి రైతులకు ఉచింతగా 24గంటల పాటు విద్యుత్ సరఫరా రైతులకు వరంలాటిది అని మండల ఆదర్శ రైతు అనుముల రాంరెడ్డి అన్నారు. సోమవారం ఆయన తన వ్యవసాయ క్షేత్రంలో 24గంటల కరెంట్‌తో మోటార్‌ను అన్ చేసి తన అనుభూతిని 'నమస్తే'కు తెలిపారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ కృషితో రైతులకు 24గంటల కరెంటు ఇవ్వడం చరిత్రలో ఈ రోజు సువార్ణక్షరాలతో లిఖించాల్సిన రోజు అని అన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందన్నారు. రైతులు కూడ ఆటోమెటిక్ స్టార్లర్లను తొలగించి ప్రభుత్వానికి సహకరించాలన్నారు. రైతులకు మోబైల్ స్టార్టర్‌లను అందించాలన్నారు. దీని వలన రైతులు ఇంటి వద్ద నుంచే ఆన్‌అఫ్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. రైతులు జీవితంలో సీఎం కేసీఆర్‌ను మరిచిపోలేరు అని ఆయన అభిప్రాయపడ్డారు. జిల్లాలో మంత్రి తుమ్మల చొరవతో శరవేగంగా నూతన ట్రాన్స్‌పార్మర్‌లు, స్థంబాలు అమర్చినట్లు తెలిపారు.



రూరల్ మండల ఆదర్శ రైతు అనుముల రాంరెడ్డి

**24 గంటలు కరెంటు సరఫరా పట్ల హర్షం**

**ముదిగొండ:** వ్యవసాయ రంగానికి ఎంతో ఉపయోగపడే విధంగా నూతన సంవత్సరం నుంచి 24గంటల సరఫరా చేయటం పట్ల టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మీగడ శ్రీనివాస్‌యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తపర్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ఈ సాహసోపేతమైన చర్య పట్ల అన్ని వర్గాలు ముఖ్యంగా రైతులు ఎంతో రుణపడి ఉంటారని పేర్కొన్నారు. లక్షలాది మంది రైతులు నేడు వ్యవసాయ పంపుసెట్లపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారని, పరిశ్రమలు నడిపే పారిశ్రామిక వేత్తలు నేడు ఎంతో ఆనందంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఇకనుంచి రైతులు హాయిగా పగటిపూట పొలానికి వెళ్లి సంతోషంగా వ్యవసాయం చేసుకోవచ్చునని ఆనందపడ్తున్నారని మీగడ శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

# తల్లాడ మీసేవకు ఉత్తమ అవార్డు

**తల్లాడ, జనవరి 1:** మీసేవ ద్వారా ప్రజలకు, రైతులకు ఉత్తమ సేవలు అందించినందుకు గాను తల్లాడలోని మీసేవ నిర్వాహకుడు ఎండీ బహదూర్‌కు ఉత్తమ అవార్డు దక్కింది. హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూలో జరిగిన అవార్డుల పంపిణీ కార్యక్రమంలో మీసేవా ఈఎస్‌డీ జీ.వెంకటేశ్వర్లు, ఇ గవర్నర్స్ రాష్ట్ర వైస్‌చైర్మన్ రాజ్‌కిషోర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా మీ సేవ నిర్వాహకుడు ఎండీ బహదూర్ తల్లాడలో విలేకరులతో మాట్లాడుతూ మీ సేవా సర్వీసులను వినియోగదారులకు అందించడంతో పాటు, టీవ్యాలెట్‌పై కూడా ప్రజలకు అవగాహన కల్పించినందుకు ఈ అవార్డుకు ఎంపికైనట్లు తెలిపారు. జిల్లా నుంచి నాలుగు మీసేవలు ఎంపిక కాగా తల్లాడ మీసేవ కూడా అవార్డును కైవశం చేసుకుందన్నారు. ఈసందర్భంగా జిల్లా ఈడీఎం దుర్గాప్రసాద్, లక్ష్మణ్‌రావులు అభినందించారు. తల్లాడ మీసేవకు ఉత్తమ అవార్డు రావడం పట్ల మ్యాక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బీ.సీతయ్య, జే.శ్రీనివాసరావు, తామిశెట్టి అనిల్, వేణుగోపాలరెడ్డి, అచ్యుత్, నాగయ్య, మధు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.


మీసేవ ఈఎస్‌డీ వెంకటేశ్వర్లు నుంచి అవార్డు అందుకుంటున్న బహదూర్

# డీసీసీబీ చైర్మన్ మువ్వాను సన్మానించిన టీఆర్ఎస్ నాయకులు



సత్తుపల్లి: మువ్వాను సన్మానిస్తున్న నాయకులు, సిబ్బంది, అభిమానులు, పెనుబల్లి: మువ్వాకు పూల బొకే అందిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

**సత్తుపల్లి, నమస్తే తెలంగాణ/పెనుబల్లి, జనవరి 1:** ఖమ్మం డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబును సోమవారం డీసీసీబీ సిబ్బంది, నాయకులు, అభిమానులు సత్తుపల్లిలో ఆయన స్వగృహంలో సన్మానించారు. ఇటీవల అనారోగ్యంతో శస్త్రచికిత్స చేయించుకున్న అనంతరం సత్తుపల్లి వచ్చిన మువ్వాకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో ఆయురారోగ్యాలతో రాజకీయంగా మరింత ఎదగాలని కోరుతూ డీసీసీబీతో పాటు టీఆర్ఎస్ నాయకులు, మువ్వా అభిమానులు పలువురు ఆయనను సన్మానించారు. ఈసందర్భంగా ఆయన కార్యకర్తలతో మాట్లాడారు. కార్యక్రమంలో డీసీసీబీ సత్తుపల్లి సీఈవో శర్మ, కూసంపూడి మధు, మట్టా ప్రసాద్, సోమశేఖర్, పల్లపోతుల చంద్రశేఖర్ (రావిచెట్టు), రవి తదితరులు పాల్గొన్నారు.

**మువ్వాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు**

**పెనుబల్లి:** డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబుకు మండల టీఆర్ఎస్ నాయకులు సోమవారం ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు చైర్మన్ హోదాలో రైతులను ఆదుకునేందుకు కృషి చేసిన మువ్వా ఇలాంటి పదవులు మరెన్నో అదిరోహించాలని, మంత్రి తుమ్మల సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేయాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో పెనుబల్లి సొసైటీ ఉపాధ్యక్షులు మరకాల నరోత్తమరెడ్డి, గంగదేవిపాడు సర్పంచ్ కనగాల సురేష్‌బాబు, తాళ్ళపెంట రెవిన్యూ రైతు సమన్వయ సమితి కన్వీనర్ ఏట్కూరి నర్సింహారావు, సీనియర్ నాయకులు కనగాల వెంకటరావు, సోలార్ సిస్టం నిర్వహకులు నర్సింహారావు, తీగల వెంకటేశ్వర్లు, కాకా బుజ్జి, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, తదితరులున్నారు.

## బీసీ సంఘం ఆధ్వర్యంలో చర్చీల్లో స్వీట్ల పంపిణీ


మాట్లాడుతున్న నియోజక వర్గ బీసీ సంఘం నాయకుడు నారాయణవరపు శ్రీనివాస్

**సత్తుపల్లి రూరల్, జనవరి 1:** నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని రేజర్ల గ్రామంలోని పలు చర్చిల్లో స్వీట్లు పంపిణీ చేసినట్లు బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్త జనులకు ప్రభువైన ఏసుక్రీస్తు కృపలో అందరూ సుఃఖసంతోషాలతో ఉండాలని, ఆరోగ్యంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో ఉత్తేజతంతో ముందుకు సాగాలని, ప్రతి ఒక్కరికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో వృద్ధులు, పేదలు సంతోషంగా ఉండాలని ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందనికార్యక్రమంలో మూకర నాగేశ్వరరావు, సాలి వేణు, నాయుడు శ్రీను, మరీదు శ్రీను, బలుసుపాటి కృష్ణ, విలాసారపు మహేశ్వరరావు, మోతే సుధాకర్, పంతంగి నాగేశ్వరరావు, మారేష్‌రావు, అర్వపల్లి సతీష్, మరీదు ప్రసాద్, కేశవులు, చర్చి పాస్టర్లు, సంఘస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సంఘం నగర నూతన కమిటీ ఎన్నిక


ప్రమాణ స్వీకారం చేస్తున్న కురుమ సంఘం కమిటీ సభ్యులు

**మయూరి సెంటర్:** ఖమ్మం నగర కురుమ సంఘం నూతన కమిటీని నగరంలోని బీరప్ప స్వామి ఆలయంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా గొరిగ నాగులు, దేవర వెంకన్న, కోశాధికారిగా మోటె కుమారస్వామిలతో పాటు పలువురు సభ్యులను ఎన్ను కున్నారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన నాగులు, వెంకన్నలు మాట్లాడుతూ కురుమ విద్యార్థి హాస్టల్ నిర్మాణానికి, బీరప్ప స్వామి దేవాలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. సీఎం కేసీ ఆర్ కురుమ కులస్తుల పట్ల చూపుతున్న ఆదరణ ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు దయ్యాల రాంమల్లేశం, మలగ శ్రీను, జట్ట కృష్ణ, కాటం కొమరయ్య, కర్రె రమేష్, చిన్నం మల్లేశం, మరాటి యాదయ్య, సభ్యులు పాల్గొన్నారు.

## సినిమాలు

### ఖమ్మం

| | |
|---|---|
| **వినోద** | ఎంసీఏ |
| **ఆదిత్య** | ఒక్క క్షణం |
| **శ్రీనివాస** | హలో |
| **నర్తకి** | ఖాకీ |
| **శ్రీతిరుమల** | టైగర్ జిందా హై |
| **శ్రీసుందర్‌మ్యాక్స్** | ప్రాజెక్ట్–జడ్ |
| **కిన్నెరసాని** | 2 కంట్రీస్ |
| **సాయిరాం** | ... |

### మధిర

| | |
|---|---|
| **వాసవి** | --- |
| **లక్ష్మీశ్రీనివాస** | హలో |
| **శాంతి** | ఎంసీఏ |

### సత్తుపల్లి

| | |
|---|---|
| **శ్రీసాయిబాలాజీ** | ఎంసీఏ |
| **శ్రీబాలాజీ** | హలో |
| **శ్రీనివాస** | ఒక్క క్షణం |




# గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

**మేషం :** స్నేహితులు, బంధువులను కలుసుకుంటారు. కొత్త స్నేహాలు పరిచయాలు ఏర్పడతాయి. ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. ఆధ్యాత్మిక క్షేత్ర సందర్శన కానీ, ప్రయాణం కానీ చేస్తారు. విదేశీ ప్రయాణంకు సంబంధించిన ఒక ముఖ్య సమాచారం తెలుస్తుంది. పనులు పూర్తిచేయగలుగుతారు. చర్చలు సఫలం అవుతాయి.

**వృషభం :** వాయిదా పడుతున్న పనులు పూర్తి చేయటానికి అనుకూల సమయం. పై అధికారులను కలవటానికి అలాగే ముఖ్యమైన ఒప్పందాలకు కూడా అనుకూలించే దినం. అనుకోని బహుమతులు కానీ, ప్రశంసలు కాని పొందుతారు. మిత్రులు, బంధువుల సహాయం అందుకుంటారు. అనుకోని వ్యక్తులను కలుసుకుంటారు.

**మిథునం :** రోజువారీ పనులనుంచి విశ్రాంతి కోరుకుంటారు. ఆధ్యాత్మిక విషయాలపై ఆసక్తి ఎక్కువగా చూపుతారు. గురువులను లేదా ఆధ్యాత్మిక వేత్తలను కలుస్తారు. ప్రయాణంలో అడ్డంకుల కారణంగా విసుగుకు లోనవుతారు. ఇంట్లోకి కొత్తవస్తువులు కొనటం కానీ, సర్దటం కానీ చేస్తారు. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పరిక్షలు రాస్తున్నవారు విజయం సాధిస్తారు.

**కర్కాటకం :** మానసికంగా కొంత ఆందోళనతో ఉంటారు. ఒక సంఘటన కారణంగా మీ మనసు చెదురుతుంది. ఆర్థిక నష్టం, కోపం, అనారోగ్యం, కలహాలు, ఆందోళన మొదలెన భయం ఈ రోజు సూచించబడ్డాయి. మీ ఆవేశాన్ని, కోపాన్ని అదుపులో ఉంచుకోవటం మంచిది. శివున్ని పూజించండి.

**సింహం :** ఇతరులతో సంబంధ, బాంధవ్యాలు పెంచుకోవటానికి, ఒప్పందాలను, అంగీకారాలను కుదుర్చుకోవటానికి అనుకూల దినం. మీ జీవిత భాగస్వామితో కలిసి ప్రయాణం చేస్తారు. మీ ప్రేమను, ఆప్యాయతను వ్యక్తం చేయటానికి అనువైన దినం. పిల్లల ఆరోగ్యం, విద్యా విషయంగా కొంత ఆందోళన చెందుతారు.

**కన్య :** వివాదాలు ముఖ్యంగా భూమి సం బంధ వివాదాలు పరిష్కరించుకోవటానికి అనుకూల దినం. మీ మాట నెగ్గుతుంది. అనుకూల ఫలితం పొందుతారు. ఆర్థిక లాభాలుంటాయి. జీవిత భాగస్వామి అనారోగ్యం కొంత ఆందోళనకు కారణమవుతుంది. గృహ, వాహన సంబంధ కొనుగోళ్లు చేస్తారు. వాయిదా పనులు పూర్తవుతాయి.

**తుల :** మీ పిల్లలతో ఆనందంగా గడుపుతారు. వారికి సంబంధించిన పనులు పూర్తి చేయగలుగుతారు. అలాగే మీ ప్రేమను మీరు ప్రేమించిన వ్యక్తికి చెప్పటానికి అనుకూల దినం. మానసికంగా ఉత్సాహంగా ఉన్నప్పటికీ, తెలియని చిన్న ఆందోళన మనసులో ఉంటుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం.

**వృశ్చికం :** ఈ రోజు ఇంట్లో ప్రశాంతంగా ఉండటానికి ఇష్టపడతారు. సెలవైనప్పటికీబయటకెళ్లటంకంటే ఇంట్లో కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటారు. గృహసంబంధ వ్యవహారాలకు అనుకూల దినం. ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. బంధువులను కలుసుకుంటారు. రావలసిన డబ్బు చేతికందుతుంది.

**ధనుస్సు :** చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. షాపింగ్ చేయటం కాని, మిత్రులను కలవటం కానీ చేస్తారు అలాగే వాహన కొనుగోలు కానీ, రిపేర్ చేయించటం కానీ చేస్తారు. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవటం మంచిది. అత్యుత్సాహం కారణంగా అనుకోని గొడవల్లో ఇరుక్కునే అవకాశముంటుంది.

**మకరం :** ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పాతబాకీలువసూలయినప్పటికీ, అందుకు తగిన ఖర్చుపైన పడటంతో వచ్చిన డబ్బు వచ్చినట్టే పోతుంది. పెట్టుబడులకు, వ్యాపార లావాదేవీలకు అనువైన రోజు కాదు. ఇంటికి ఏదైనా వస్తువు కొనుగోలు చేస్తారు. బంధువుల కారణంగా డబ్బు ఖర్చయ్యే అవకాశముంటుంది.

**కుంభం :** రుచికరమైన ఆహారం లభిస్తుంది. మిత్రులు, బంధువులతో కలిసి ఏదైనా శుభకార్యంలో పాల్గొంటారు. అనుకున్న పనులు ఎటువంటి ఆటంకం లేకుండా పూర్తి చేయగలుగుతారు. ఆర్థికంగా అనుకూలిస్తుంది. అనుకోని ధనలాభం కలుగుతుంది. కుటుంబ సభ్యుల సహాయసహకారాలు అందుకుంటారు.

**మీనం :** కొంత బద్ధకంగా గడుపుతారు. ఏ పని చేయటానికి ముందుకురారు. కుటుంబ సభ్యుల కోపానికి గురవుతారు. ప్రయాణంలో జాగ్రత్త అవసరం. మిత్రులతో కానీ, దగ్గరి బంధువులతో కాని వివాదం జరగటం లేదా వారు మిమ్మల్ని అపార్థం చేసుకోవటం జరగవచ్చు. భూ సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం కాదు.

# పేదలకు ఆధునిక విద్య అందించడమే సీఎం కేసీఆర్ లక్ష్యం

- నూతన జిల్లాలో సైతం కస్తూర్బా పాఠశాలల నిర్మాణం
- నాణ్యమైన విద్య కోసం టీచర్లకు శిక్షణ ఇవ్వాలి
- విద్యతో పాటు ఆరోగ్య రక్షణకు హెల్త్‌కిట్ల పంపిణీ
- రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





విద్యార్థుల మాసపత్రికను ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కలెక్టర్ లోకేష్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ కవిత, హెల్త్ కిట్లను అందజేస్తున్న మంత్రి తుమ్మల తదితరులు

**ఖమ్మం రూరల్, జనవరి 1 :** పేద విద్యార్థినులకు ఆధునిక విద్యతో పాటు వారి ఆరోగ్య రక్షణే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం ఖమ్మంరూరల్ మండలం నాయుడుపేట బైపాస్ వద్ద గల కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులకు 'ఆరోగ్య పరిశుభ్రత కిట్ల'ను మంత్రి తుమ్మల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం హెల్త్ కిట్లను జిల్లావ్యాప్తంగా అన్ని కస్తూర్బా పాఠశాలల్లో వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. గతంలో హాస్టల్స్‌లో నీళ్ల సాంబారు, పురుగుల అన్నంతో నిత్యం ఏదో పత్రికల్లో కథనాలు వచ్చిన సందర్భాలు అనేకం ఉన్నాయని, వాటికి సీఎం కేసీఆర్ ఫుల్‌స్టాప్ పెట్టినట్లు తెలిపారు. హాస్టల్స్‌లో విద్యార్థినులకు నాణ్యమైన సన్నబియ్యంతో భోజనం, చికెన్, మటన్, కోడిగుడ్లతో కూడిన నాణ్యమైన మెనూను అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గల నూతన జిల్లాలో సైతం కస్తూర్బా పాఠశాలలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ కేంద్రంపై వత్తిడి తీసుకవచ్చి నిర్మాణాలను నిధులు కేటాయింపజేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఆడపిల్లలకు విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించలన్నారు. లెక్కలు, ఇంగ్లిషు సబ్జెక్టుల్లో ఫలితాల్లో వెనుకబాటుకు గల కారణాలను అన్వేషించి, ఉపాధ్యాయులకు సైతం రిటైర్డ్, అనుభవం గల ఉపాధ్యాయులతో శిక్షణ ఇప్పించి మంచి ఫలితాల సాధనకు కృషిచేయాలన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు కావాల్సిన అన్ని రకాల సదుపాయలను సమకురుస్తుందన్నారు. రూరల్ కస్తూర్బాలో ఉన్న గుట్టలను తొలగించాలని, ప్రహారీ, గేటును ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. దానికి సంబంధించిన పనులను వెంటనే పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్‌కు మంత్రి సూచించారు. వ్యక్తి నడవడికలో పరిశుభ్రతకు స్థానం పెద్దది అన్నారు. ఇంట్లో కూడా పరిశుభ్రతను పాటించాలన్నారు. ఆరోగ్యవంతమైన జీవితం అనుభవించాలన్నారు. మంత్రి తుమ్మల కృషితో జిల్లాలో కస్తూర్బా పాఠశాలలకు మహర్దశ వచ్చిందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత అన్నారు. ప్రభుత్వంతో చర్చించి జిల్లాలో నూతన భవనాలు, అదనపు భవనాల నిర్మాణానికి నిధులను కేటాయించిన ఘనత మంత్రి తుమ్మలదే అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న హెల్త్ కిట్ల వలన విద్యార్థినులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాల్లో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మెరుగైన ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈవో వసుమంతి, విత్తానాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, ఆత్మ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, ఎంపీపీ మేళ్లచెర్వు లలిత, సర్పంచి చేరుకుపల్లి లక్ష్మి, కార్పొరేటర్ ధరావత్ రామ్మూర్తినాయక్, సొసైటీ చైర్మన్ మంకెన నాగేశ్వరరావు, ఎంపీటీసీ ఉమరాణీ, తహసీల్దారు నరసింహారావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, మండలపార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు, జిల్లా నాయకులు సాధు రమేష్‌రెడ్డి, నగర అధ్యక్షుడు కమర్తపు మురళీ, రైతు సమన్వయ సమితి కన్వీనర్ తోట వీరభద్రం, మండల పార్టీ కార్యదర్శి పంతులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# అన్నదానం.. మహాదానం

## పోలేపల్లి సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు



భక్తులనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్



అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పువ్వాడ, గరికపాటి ఆంజనేయప్రసాద్

**ఖమ్మంరూరల్, జనవరి 1 :** అన్నిదానాల్లో అన్నదానం మహాదానమని ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని పోలేపల్లి సాయిబాబా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే అజయ్‌కుమార్‌ని ఆలయ కమిటీ చైర్మన్ కటకం బాబు, వీఎ డెవలపర్స్ అధినేత గరికపాటి ఆంజనేయప్రసాద్, ప్రముఖ కాంట్రాక్టర్ గరికపాటి వెంకటేశ్వరరావులు పుష్పగుచ్ఛం ఇచ్చి ఘన స్వాగతం పలికారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆలయంలో పువ్వాడ అజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన సంవత్సరం నుంచి ప్రజలందరు సుఖశాంతులతో జీవించాలని అకాక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా అన్నదానం నిర్వహిస్తున్న ఆలయ కమిటీని ఆయన అభినందించారు. ప్రతి వారం అన్నదానం నిర్వహించడం కూడ అభినందనీయమైన విషయం అన్నారు. సాయిబాబా దయ ప్రజలందరిపై చూపించి ఆయూరారోగ్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జే.శ్రీనివాసరావు, నాగేశ్వరావు, కోర్లకుంట్ల శ్రీను తదితరులు ఉన్నారు.

# పోలీసు సేవా పతకానికి ఎంపికైన ఏడుకొండలు



**బోనకల్లు, జనవరి 1 :** మండలంలోని గోవిందాపురం-ఎల్ గ్రామానికి చెందిన వల్లంకొండ ఏడుకొండలు పోలీస్ రిజర్వు ఇన్‌స్పెక్టర్‌గా హైదరాబాద్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఏడుకొండలు రిజర్వు ఇన్‌స్పెక్టర్‌గా విశిష్ట సేవలు అందించడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసు సేవా పతకానికి ఎంపికచేసింది. నిరుపేద కుటుంబంలో పుట్టిన ఏడుకొండలు 1998లో రిజర్వు ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగాన్ని పొంది ఉమ్మడి రాష్ట్రంలోని కడప, కర్నూల్, సత్తుపల్లి బెటాలియన్‌లో సేవలు అందించి అనేక పతకాలను దక్కించుకున్నారు. ఈనెల 26న రిపబ్లిక్ డే పురస్కరించుకొని సేవాపతకాన్ని అందుకోనున్నారు. ఏడుకొండలును ప్రభుత్వం సేవా పతకానికి ఎంపిక చేయడం పట్ల మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, కుటుంబసభ్యులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.




(Dwaraka) https://t.me/telugudailynews